వాయిస్ ఆఫ్ ప్రజలు
వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, జనవరి 13, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రభుత్వ ఆసుపత్రిలో కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ భార్య ప్రసవం



కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ భార్య ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించారు. నగరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ భార్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఆమె గత కొంతకాలంగా మాతా శిశు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. మొదటి కాన్పు కోసం ఆమె నిన్న మధ్యాహ్నం ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఆమెను పరీక్షించి, ఉమ్మనీరు తగ్గిన అనంతరం సోమవారం మధ్యాహ్నం శస్త్రచికిత్స ద్వారా ప్రసవం చేశారు. ఆడబిడ్డ జన్మించిందని, తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందిన నగరపాలక సంస్థ కమిషనర్ దంపతులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు.

# జిల్లాల జోలికొస్తే రాజకీయ అగ్నిపరీక్ష

### జిల్లాలను ముట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం భస్మమవుతుందన్న కేటీఆర్ హెచ్చరిక



- గద్వాల, వనపర్తి, నారాయణపేటలో ఉద్యమాలు తప్పవని స్పష్టం
- కేసీఆర్ తీసుకొచ్చిన వికేంద్రీకరణను రద్దు చేయొద్దంటూ డిమాండ్
- ప్రజల చెంతకే కలెక్టర్, ఎస్పీలను తీసుకొచ్చిందే నేరమా? అని ప్రశ్న
- పాలమూరుకు వచ్చే ముందు రేవంత్ సమాధానం చెప్పాలంటూ సవాల్

హైదరాబాద్: జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నుంచి తీవ్ర రాజకీయ ప్రతిఘటన ఎదురవుతోంది. జిల్లాల జోలికొస్తే అగ్గిరాజేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఏ జిల్లాను ముట్టుకున్నా అక్కడ బీఆర్ఎస్ ఉద్యమాలు ఉధృతం అవుతాయని, ఆ మంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం భస్మమవుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జిల్లాల ఏర్పాటును రద్దు చేయాలన్న ఆలోచనలకే కాంగ్రెస్ వెనక్కి తగ్గాలని స్పష్టమైన సందేశం ఇచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. జిల్లాలను రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. నారాయణపేట, గద్వాల, వనపర్తి ప్రజలు తమ జిల్లాల గుర్తింపును కోల్పోవడాన్ని అంగీకరిస్తారా? అని నిలదీశారు. కలెక్టర్లు, ఎస్పీలను ప్రజలకు దగ్గర చేయడమే కేసీఆర్ చేసిన నేరమా? అంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల ఏర్పాటు ద్వారా పాలనను ప్రజల గడపకు తీసుకువచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. పరిపాలనా వికేంద్రీకరణ వల్ల ప్రజలకు సేవలు సులభంగా అందాయని, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందని చెప్పారు. అలాంటి వ్యవస్థను రద్దు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం ప్రజలపై చేసిన అన్యాయమని విమర్శించారు. ఇలాంటి నిర్ణయాలను చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నిస్తూ పార్టీ శ్రేణులను ఉద్యమానికి సిద్ధం చేశారు. ఏ జిల్లాను ముట్టుకున్నా అక్కడే పోరాటాలకు శ్రీకారం చుడతామని కేటీఆర్ హెచ్చరించారు. గద్వాల అయినా, వనపర్తి అయినా, నారాయణపేట అయినా జిల్లాల గుర్తింపుపై దాడి జరిగితే బీఆర్ఎస్ అగ్గిపుట్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఉద్యమం కేవలం రాజకీయ పార్టీ పరిమితుల్లో ఉండదని, ప్రజలంతా రోడ్లపైకి వచ్చేలా

(మిగతా 2వ పేజీలో)

# జిల్లాలకు కొత్త దిశ

**మండలాలు-డివిజన్లపై శాస్త్రీయ పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వ సన్నాహాలు**

- ప్రజాభీష్టం మేరకు పరిపాలనా హద్దుల పునర్ నిర్మాణం
- రాజకీయ కోణంతో చేసిన విభజనల వల్ల పెరిగిన ఇబ్బందులు
- బడ్జెట్ సమావేశాల్లో సమగ్ర చర్చకు సీఎం సంకల్పం
- కమిషన్ ఏర్పాటు చేసి నివేదిక ఆధారంగా నిర్ణయాలు
- ఉద్యోగులకు డీఏతో పాటు సంక్షేమంపై తీపి కబురు



హైదరాబాద్: రాష్ట్రంలోని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్వ్యవస్థీకరణ అనివార్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం శాస్త్రీయ ప్రమాణాలను పక్కన పెట్టి రాజకీయ కోణంలో మాత్రమే కొత్త జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల అభీష్టం, పరిపాలనా సౌలభ్యం ప్రధానంగా తీసుకుని హేతుబద్ధీకరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) డైరీ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి ఈ అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు, మండలాల విభజన అడ్డగోలుగా జరిగిందని సీఎం విమర్శించారు. ఒక జిల్లాలో ఒకే ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఉంటే, మరో జిల్లాలో పద్నాలుగు నియోజకవర్గాలు ఉండటం వంటి అసమానతలు పరిపాలనను దెబ్బతీశాయని అన్నారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు కూడా ఇదే రీతిలో రాజకీయ అవసరాలకు అనుగుణంగా జరిగిందని పేర్కొన్నారు. ఒక నాయకుడు తనకు నచ్చిన మూడు లేదా నాలుగు గ్రామాలతో

(మిగతా 2వ పేజీలో)



## మన జెన్-జెడ్‌లో ఎంతో సృజనాత్మకత నిండి ఉంది: నరేంద్ర మోదీ

- ‘వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి
- వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తితో ఈ వేదికను ప్రారంభించినట్లు వెల్లడి
- యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వెల్లడి



## ముఖ్యమంత్రి రేవంత్ మాటలు బాగా చెబుతారు : బండి సంజయ్


- సీఎం రేవంత్‌రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క డీఏ మాత్రమే ప్రకటించారు
- 6 డీఏలు పెండింగ్‌లో ఉండడం ఆర్థిక మాంద్యానికి నిదర్శనమని వ్యాఖ్య

# కృష్ణా నీళ్లపై మళ్లీ చిచ్చు

- తాత్కాలిక పంపిణీ బాధ్యత అపెక్స్ కౌన్సిల్‌కే అప్పగించాలని తెలంగాణ డిమాండ్
- ఏపీ అక్రమ వినియోగంపై టెలిమెట్రీలు తప్పనిసరి అని స్పష్టం
- శ్రీశైలం భద్రతకు తీవ్ర ముప్పు.. అత్యవసర మరమ్మతులు అవసరం
- బేసిన్ వెలుపలికి తరలిస్తున్న నీళ్లు ఏపీ కోటాలో లెక్కించాలని పట్టుదల
- వాడుకోని తెలంగాణ కోటాను వచ్చే ఏడాదికి మళ్లించేలా నిర్ణయం కోరింపు

హైదరాబాద్: కృష్ణా నదీ జలాల పంపిణీ అంశం మరోసారి రాజకీయ, పరిపాలనా వేడి పెంచుతోంది. ట్రిబ్యునల్--2 పరిధిలో కృష్ణా జలాల తుది కేటాయింపులు ఇంకా అపరిష్కృతంగా ఉండటంతో, ఈ మధ్యకాలంలో తాత్కాలిక పంపిణీపై తలెత్తుతున్న వివాదాలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తాత్కాలిక పంపిణీ బాధ్యతను అపెక్స్ కౌన్సిల్‌కు అప్పగించేలా కేంద్ర జలశక్తి శాఖను కోరుతూ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు మరోసారి తీర్మానం చేయాలని తెలంగాణ ప్రతిపాదించింది. త్వరలో జరగనున్న 21వ కృష్ణా బోర్డు సమావేశం ఎజెండాలో చేర్చాల్సిన అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా బోర్డుకు లేఖ రాశారు. ఏపీ, తెలంగాణ మధ్య 66:34 నిష్పత్తిలో తాత్కాలిక పంపిణీ కొనసాగించాలని 19వ బోర్డు సమావేశ మినిట్స్‌లో నమోదు చేయడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తాము ఆ సమావేశంలో 50:50 నిష్పత్తిలోనే తాత్కాలిక పంపిణీ జరగాలని స్పష్టంగా డిమాండ్ చేసిన

(మిగతా 2వ పేజీలో)






## నల్లమలసాగర్‌పై ‘నాటకం’ బట్టబయలు

- బలహీన రిట్‌తో ఏపీకి పరోక్ష సహకారం చేశారంటూ రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజమెత్తింపు
- సుప్రీంకోర్టు సాక్షిగా తెలంగాణ నీటి హక్కుల ద్రోహం బయటపడిందన్న ఆరోపణ
- పోలవరం--నల్లమలసాగర్‌కు గడువు ఇచ్చేందుకే పిటిషన్ ఉపసంహరణ నాటకం
- చంద్రబాబుకు సంక్రాంతి గిఫ్ట్‌గా మారిన రిట్ పిటిషన్ అని విమర్శ
- నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం తప్పదని హెచ్చరిక

హైదరాబాద్: పోలవరం--నల్లమలసాగర్ ప్రాజెక్టు అంశంలో తెలంగాణ ప్రభుత్వ వైఖరి మరోసారి వివాదాస్పదంగా మారింది. విచారణ అర్హతలేని బలహీన రిట్ పిటిషన్ దాఖలు చేసి

(మిగతా 2వ పేజీలో)

## కరూర్ తొక్కిసలాట ఘటన... 6 గంటలకు పైగా నటుడు విజయ్‌ని ప్రశ్నించిన సీబీఐ

- తొలిరోజు ముగిసిన విజయ్ సీబీఐ విచారణ
- తొక్కిసలాట ఘటనకు టీవీకేకు సంబంధం లేదన్న విజయ్
- పరిస్థితి చేయి దాటిపోకూడదని అక్కడి నుంచి వెళ్లిపోయానన్న విజయ్



## నీటి బొట్టు కూడా వదులుకోం

- కృష్ణా--గోదావరి హక్కుల రక్షణకు అన్ని స్థాయుల్లో తెలంగాణ పోరాటం
- చర్చలతోపాటు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన ఉత్తమ్
- పోలవరం--నల్లమలసాగర్‌పై సివిల్ సూట్‌కు సిద్ధం
- ఏపీ ఉల్లంఘనలన్నింటినీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్రం
- కేటాయింపులకు మించి నీటి వినియోగం అనుమతించబోమన్న స్పష్టత




# జిల్లాలకు కొత్త దిశ



మండలం ఏర్పాటు చేసుకుంటే, మరోచోట రెండు మూడు ఎంపీటీసీలతో మండలం ఏర్పాటు చేసిన పరిస్థితులు ఉన్నాయని ఉదాహరణగా చెప్పారు. ఈ విధమైన విభజనల వల్ల ప్రజలకు సేవలందించడంలో గందరగోళం ఏర్పడుతోందని, పాలనపై నమ్మకం తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో మేడ్చల్ జిల్లా పరిషత్ సమావేశానికి వెళ్లిన అనుభవాన్ని గుర్తు చేసుకున్న సీఎం, వేదికపై చైర్మన్, వైస్ చైర్మన్ మాత్రమే ఉండి మిగిలిన ప్రజాప్రతినిధులు లేకపోవడం చూసి ఎవరితో మాట్లాడాలో అర్థం కాలేదని అన్నారు. జిల్లా వ్యవస్థ ఇలాగే ఉంటే ప్రజాపాలన ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ఇటువంటి పరిస్థితులను సరిదిద్దాలంటే జిల్లాల సంఖ్య తగ్గించాలా, పెంచాలా అన్నది కాదు, హేతుబద్ధీకరణే ముఖ్యమని స్పష్టం చేశారు. ముందుగా మండలాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోందని సీఎం తెలిపారు. ఒక మండలంలో ఎంత జనాభా ఉండాలి, రెవెన్యూ డివిజన్, జిల్లాల్లో జనాభా ప్రమాణాలు ఎలా ఉండాలన్నదానిపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఒక జిల్లాలో మూడు లక్షల జనాభా ఉంటే, మరో జిల్లాలో కోటికి పైగా జనాభా ఉన్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి అసమానతలతో పరిపాలన సాధ్యపడదని వ్యాఖ్యానించారు. మండలాల్లో జనాభా పది శాతం తేడా మించకుండా, అదే ఫార్ములాను డివిజన్లు, జిల్లాలకూ వర్తింపజేయాలన్న ఆలోచన ఉందన్నారు. ఈ అంశంపై రానున్న బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో విస్తృతంగా చర్చ పెట్టనున్నట్లు సీఎం ప్రకటించారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, నిపుణుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుని మార్గదర్శకాలు రూపొందిస్తామని తెలిపారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా కూలంకషంగా చర్చించిన తరువాతే విధివిధానాలు ఖరారు చేస్తామని హామీ ఇచ్చారు. శాస్త్రీయ పద్ధతిలో హేతుబద్ధీకరణ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ కమిషన్ పనిచేస్తుందని, రెవెన్యూ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారని చెప్పారు. కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా ఆరు నెలల పాటు పర్యటించి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుందని, సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై కూడా సీఎం స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంలో 10.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని, విధాన నిర్ణయాలు ప్రజాప్రతినిధులు తీసుకుంటే వాటిని అమలు చేసే బాధ్యత ఉద్యోగులదేనని అన్నారు. ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల కలయికే ప్రభుత్వం అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు వేల కోట్ల రూపాయల బకాయిలు పెట్టిందని, అదే విధంగా కాంట్రాక్టర్ల బిల్లులు కూడా పెండింగ్‌లో పెట్టి వెళ్లిందని చెప్పారు. మొత్తం మీద లక్ష కోట్లకు పైగా అప్పులు ఈ ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం సగటు మధ్యతరగతి ఉద్యోగి సంసారం మాదిరిగా పొదుపు చేస్తూ, క్రమపద్ధతిలో ఆర్థిక పరిస్థితిని గాడిన పెడుతోందని సీఎం అన్నారు. ఉద్యోగులకు జీతాలు సమయానికి అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని గతంతో పోల్చుకుని చూడాలని సూచించారు. ఉద్యోగులకు పెద్దన్నలా అండగా నిలబడటమే తన ఉద్దేశమని చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగుల డీఏ ఫైలుపై సంతకం చేసి వచ్చానని ప్రకటించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి సంబంధించిన విధివిధానాలు రూపొందిస్తున్నామని, రూ.1.02 కోట్ల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు సీఎం హామీ ఇచ్చారు. పన్నుల వసూళ్లు, ఇతర ఆదాయం పెంచడంలో ఉద్యోగులు మరింత కృషి చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వేగంగా మెరుగుపడుతుందని అన్నారు. ఉద్యోగ సంఘ భవనం ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఉద్యోగ సంఘం ఎంత నిధి సమకూర్చితే అదే స్థాయిలో ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ చర్యలన్నీ ఉద్యోగులు, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

# కృష్ణా నీళ్లపై మళ్లీ చిచ్చు

విషయాన్ని గుర్తుచేసింది. కృష్ణా జలాల తాత్కాలిక పంపిణీపై తుది నిర్ణయం తీసుకునే అధికారం అపెక్స్ కౌన్సిల్‌కే ఉందని, అందువల్ల ఈ వివాదాన్ని అక్కడికే అప్పగించాలని తెలంగాణ పట్టుబడుతోంది. ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుంటోందన్న ఆరోపణల నేపథ్యంలో టెలిమెట్రీ వ్యవస్థలు కీలకమని తెలంగాణ స్పష్టం చేసింది. పోతిరెడ్డిపాడు, బనకచర్ల కాంప్లెక్స్ అవుట్‌లెట్ల వద్ద తప్పనిసరిగా టెలిమెట్రీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. రెండో విడతతో పాటు మూడో విడత కింద మరో 11 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, ఇందుకోసం తెలంగాణ రూ.4.15 కోట్లను విడుదల చేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. శ్రీశైలం కుడి ప్రధాన కాల్వ లైనింగ్ పనుల కారణంగా ఏపీ భారీగా నీటిని తరలించుకుంటున్నా, ఖచ్చితమైన లెక్కలు తేలడం లేదని, టెలిమెట్రీలు లేకపోతే అక్రమ వినియోగాన్ని నిరూపించడం కష్టమవుతుందని లేఖలో పేర్కొంది. పోలవరం--నల్లమల్లసాగర్ అనుసంధాన ప్రాజెక్టు అంశంపైనా తెలంగాణ గట్టిగా అభ్యంతరం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారీ కోసం ఏపీ చేపడుతున్న టెండర్లను తక్షణమే నిలిపివేయాలని, ప్రీ--ఫీజిబులిటీ నివేదికను కృష్ణా బోర్డు పరిశీలించరాదని స్పష్టం చేసింది. ఇప్పటికే ఈ అంశంపై కృష్ణా బోర్డు, గోదావరి బోర్డు, కేంద్ర జలసంఘానికి తమ అభ్యంతరాలను తెలియజేశామని గుర్తుచేసింది. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, ఎస్‌ఆర్‌బీసీ, జీఎన్‌ఎస్‌ఎస్, తెలుగు గంగ, ఎస్కేప్ చానల్ వంటి మార్గాల ద్వారా బేసిన్ వెలుపలికి తరలిస్తున్న నీటిని ఏపీ వాటా కింద లెక్కించాల్సిందేనని తెలంగాణ డిమాండ్ చేసింది. శ్రీశైలం జలాశయ భద్రత అంశంపై కూడా తెలంగాణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్లంజ్‌పూల్‌లో ఏర్పడిన భారీ గుంత కారణంగా డ్యామ్ భద్రత ప్రమాదంలో ఉందని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చి రెండేళ్లు గడిచినా, ఏపీ ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని విమర్శించింది. తక్షణమే అత్యవసర మరమ్మతులు చేపట్టి పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని, ఈ పనులను కృష్ణా బోర్డు పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించింది. పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఆర్డీఎస్ ఆనకట్టకు కూడా తక్షణమే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో నీటి నష్టాలను లెక్కించకుండా ఏపీ, తెలంగాణ వాడుకుంటున్న నీళ్లపై స్పష్టత రావడం లేదని తెలంగాణ అభిప్రాయపడింది. గతంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ నష్టాలను లెక్కించేందుకు వెంటనే కమిటీ ఏర్పాటు చేయాలని కోరింది. తెలంగాణ పొదుపుగా వాడుకున్న నీటిని నాగార్జునసాగర్‌లో నిల్వ చేసి వచ్చే ఏడాది ప్రారంభ మాసాల అవసరాలకు వినియోగించుకునే వెసులుబాటు కల్పించాలని కూడా ప్రతిపాదించింది. తాగునీటి




వినియోగంలో 20 శాతం మాత్రమే లెక్కించి, మిగిలిన 80 శాతాన్ని రిటర్న్ ఫ్లోగా పరిగణించాలని కోరింది.

నాగార్జునసాగర్ నిర్వహణ బాధ్యతలను పూర్తిగా తెలంగాణకు అప్పగించాలన్న డిమాండ్‌ను మరోసారి బలంగా వినిపించింది. 2023 నవంబర్ 29న ఏపీ బలవంతంగా సాగర్‌పై చొచ్చుకువచ్చి కుడి రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేసుకుందని ఆరోపించింది. డ్యామ్ సేఫ్టీ చట్టం ప్రకారం సాగర్ నిర్వహణ, పర్యవేక్షణ తెలంగాణ పరిధిలోనే ఉంటుందని, అయినా మరమ్మతుల కోసం తెలంగాణ అధికారులను అనుమతించకపోవడం వల్ల డ్యామ్ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడిందని లేఖలో పేర్కొంది.

కృష్ణా జలాల అంశం కేవలం రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ సమస్య మాత్రమే కాదని, లక్షలాది రైతుల జీవనాధారం, భద్రతతో ముడిపడి ఉన్న సున్నితమైన వ్యవహారమని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. తాత్కాలిక సర్దుబాట్ల పేరుతో జరుగుతున్న అన్యాయాలకు తెరదించాలంటే అపెక్స్ కౌన్సిల్ స్థాయిలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, లేకపోతే ఈ వివాదం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందన్న సంకేతాలను ఈ ప్రతిపాదనలు స్పష్టంగా ఇస్తున్నాయి.

### కరూర్ తొక్కిసలాట ఘటన... 6 గంటలకు పైగా

## నటుడు విజయ్‌ని ప్రశ్నించిన సీబీఐ

### తొలిరోజు ముగిసిన విజయ్ సీబీఐ విచారణ

**తొక్కిసలాట ఘటనకు టీవీకేకు సంబంధం లేదన్న విజయ్**

**పరిస్థితి చేయి దాటిపోకూడదని అక్కడి నుంచి వెళ్లిపోయానన్న విజయ్**



కరూర్ తొక్కిసలాట ఘటనపై సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ సీబీఐ తొలిరోజు విచారణ ముగిసింది. విజయ్‌ను ఆరు గంటలకు పైగా విచారించిన సీబీఐ అధికారులు, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. సంక్రాంతి తర్వాత సీబీఐ మరోసారి ఆయనను విచారించనుంది. తొక్కిసలాట ఘటనకు టీవీకేకు ఎలాంటి సంబంధం లేదని ఆయన విచారణ సందర్భంగా అధికారులతో చెప్పినట్లు సమాచారం. పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకే తాను అక్కడి నుంచి వెళ్లిపోయానని ఆయన తెలిపారు. ఇదే వ్యవహారంపై పార్టీ కార్యకర్తలను సీబీఐ ప్రశ్నించినప్పుడు కూడా వారు ఇదే తరహా సమాధానం చెప్పారని తెలుస్తోంది. విజయ్ నుంచి మరిన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాల్సి ఉంది. అయితే, పొంగల్ సందర్భంగా తనకు విరామం కావాలని విజయ్ కోరగా, సీబీఐ అందుకు అంగీకరించిందని సమాచారం. విజయ్ విచారణకు వస్తున్నాడని తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో సీబీఐ కార్యాలయానికి చేరుకున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దీనిపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన అధికారులు పలు వివరాలు సేకరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు బాగా చెబుతారు: బండి సంజయ్

**సీఎం రేవంత్‌రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క డీఏ మాత్రమే ప్రకటించారన్న బండి సంజయ్**

**ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండడం ఆర్థిక మాంద్యానికి నిదర్శనమని వ్యాఖ్య**

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైనా ఆరు గ్యారంటీలు అమలు కాలేదన్న బండి సంజయ్**



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు బాగా చెబుతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో నిన్న బీజేపీ జెండాను ఆవిష్కరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన, రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క డీఏ మాత్రమే ప్రకటించారని, అయితే ఉద్యోగుల పట్ల నిజమైన ప్రేమ మాత్రం లేదన్నారు. రాష్ట్రంలో ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండడం ఆర్థిక మాంద్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ప్రభుత్వం బహిరంగంగా అంగీకరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైనా ఆరు గ్యారంటీలు అమలు కాలేదని బండి సంజయ్ విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,000 పింఛన్, నిరుద్యోగులకు రూ.4,000 ఇస్తున్నారా అని ప్రశ్నించారు. రెండేళ్ల పాలనలో ఒక్కరికైనా ఇల్లు ఇచ్చారా అని నిలదీశారు. ఎన్నికల సమయంలో రూ.5 వేలు ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అలాగే గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ హామీలు అమలు కాలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అధికారంలో లేదని, కేంద్రంలో ఒక్క ఎంపీ కూడా గెలవలేదని చెప్పారు. ఆ పార్టీకి ఓటేయడం డ్రైనేజీలో పడినట్టేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఇస్తామంటూ చెప్పే డబ్బులకు అమ్ముడుపోతే వచ్చే ఐదేళ్లు ప్రజలకు నరకమేనని బండి సంజయ్ హెచ్చరించారు.

## మన జెన్-జెడ్‌లో ఎంతో సృజనాత్మకత నిండి ఉంది: నరేంద్ర మోదీ

**'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి**

**వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తితో ఈ వేదికను ప్రారంభించినట్లు వెల్లడి**

**యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వెల్లడి**

నేను ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రధానమంత్రిగా ఉన్నా దేశ యువతపై తనకు ఎప్పుడూ మంచి విశ్వాసం ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన జెన్–జెడ్ తరం సృజనాత్మకతతో నిండి ఉందని ఆయన ప్రశంసించారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొంది 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' వేదికను స్థాపించినట్లు తెలిపారు. వినూత్న ఆలోచనలు, లక్ష్యాలు, ఉత్సాహంతో దేశ నిర్మాణంలో జెన్–జెడ్ ముందు వరుసలో ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువచ్చిందని చెప్పారు. ఈ క్రమంలోనే దేశంలో స్టార్టప్ విప్లవం ఊపందుకుందని అన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రారంభించిన సంస్కరణల పరంపర ఇప్పుడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా మారిందని, వీటికి కేంద్ర బిందువు యువతే అని ఆయన స్పష్టం చేశారు. దేశ యువతకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' వేదికను రూపొందించారు. ఈ నెల 9 నుంచి 12 వరకు నిర్వహించిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా యువత పాల్గొన్నారు.

## జిల్లాల జోలికొస్తే రాజకీయ అగ్నిపరీక్ష

చేస్తామని తెలిపారు. పాలమూరు జిల్లాపై కూడా కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పాలమూరుకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావు? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పాలమూరు కోసం నువ్వు ఏం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐటీ పార్కులో కంపెనీలు ఎందుకు వెళ్లిపోయాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అభివృద్ధి పేరుతో ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేరలేదో వివరించాలని సవాల్ విసిరారు. జిల్లాల అంశం కేవలం పరిపాలనా నిర్ణయం కాదని, ప్రజల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనలో జిల్లాల ఏర్పాటు ద్వారా ప్రాంతీయ అసమానతలు తగ్గాయని, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు చేరువయ్యాయని తెలిపారు. ఈ వ్యవస్థను కూల్చివేయాలన్న ప్రయత్నాలు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో వెనుకడుగు వేయకపోతే, రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ఉద్రిక్తతలు తప్పవని బీఆర్ఎస్ స్పష్టం చేస్తోంది. జిల్లాల జోలికొస్తే అది పరిపాలనా వివాదంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మారుతుందన్న సంకేతాలను కేటీఆర్ మాటలు స్పష్టంగా ఇస్తున్నాయి.

## నల్లమలసాగర్‌పై 'నాటకం' బట్టబయలు

ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం--నల్లమ లసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా సహకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నిజస్వరూపం, ద్రోహబుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైందని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన మండిపడ్డారు. నల్లమలసాగర్ విష యంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేలా బల మైన న్యాయపోరాటం చేయాల్సిన ప్రభుత్వం, ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హతలేని పిటిషన్ వేసి ఏపీకి లబ్ధి చేకూర్చిందని హరీశ్‌రావు ఆరోపించారు. నాడు పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో కలిసి రిట్ వేసి ఏపీ ప్రభుత్వ ప్రాజెక్టుకు స్టే తెచ్చిన చరిత్రను గుర్తు చేస్తూ, అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులెత్తేయడం వెనుక దాగిన రాజకీయ ఉద్దేశాలు ఏంటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉంటూ తెలంగాణ నీటి హక్కులను ఏపీకి ధారాదత్తం చేయడమే ఈ వ్యవహారంలో కనిపిస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుని సివిల్ సూట్ వేస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇది పోలవరం--నల్లమలసాగర్ ప్రాజెక్టును పూర్తి చేసుకునేందుకు ఏపీ ప్రభుత్వానికి కావాల్సిన గడువు ఇవ్వడమేనని ఆరోపించారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వాదనలు వినే ప్రక్రియ ఏళ్ల తరబడి సాగే అవకాశం ఉందని, ఈలోపు ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నీళ్లను తరలించుకుపోతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. సుప్రీంకోర్టులో వేసిన ఈ బలహీనమైన రిట్ పిటిషన్ సంక్రాంతి పండుగ వేళ చంద్రబాబు నాయుడుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన గిఫ్ట్‌లా మారిందని ఎద్దేవా చేశారు. పోలవరం--నల్లమలసాగర్ విషయంలో మొదటి నుంచీ రేవంత్ ప్రభుత్వం ఒక నిర్దిష్ట పద్ధతి ప్రకారమే ఏపీకి పూర్తిగా సహకరిస్తోందన్న ఆరోపణలను ఆయన మళ్లీ ప్రస్తావించారు. పంచాయితీలు వద్దు, న్యాయస్థానాలు వద్దు, మనమే కూర్చొని మాట్లాడుకుందాం అన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యల వెనుక అసలు అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబుతో దోస్తీ పేరుతో తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధపడటం రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ క్షమించరన్నారు.

## నీటి బొట్టు కూడా వదులుకోం

### న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన ఉత్తమ్


కృష్ణా, గోదావరి నదీజలాల్లో తెలంగాణకు చెందిన హక్కులను ఏ పరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. జల వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రుల అభిప్రాయంతో ఏకీభవిస్తున్నప్పటికీ, అదే సమయంలో నదీ జలాల్లో తెలంగాణకు ఉన్న న్యాయబద్ధమైన వాటాను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని ఆయన తెలిపారు. సోమవారం పోలవరం--నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ ముగిసిన అనంతరం ఢిల్లీలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కృష్ణా, గోదావరి జలాల్లో ఒక్క నీటిబొట్టునూ కోల్పోకుండా అన్ని స్థాయిల్లో పోరాటం కొనసాగిస్తున్నామని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తుతం ఏం మాట్లాడుతున్నా, గతంలో పాలమూరు--రంగారెడ్డి పథకంతోపాటు కృష్ణా, గోదావరి నదులపై తెలంగాణకు చెందిన ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసిన వాస్తవాన్ని ఆయన గుర్తు చేశారు. చెప్పే మాటలకు, చేసే పనులకు ఏపీ ప్రభుత్వానికి పొంతన లేదని వ్యాఖ్యానించారు. పోలవరం--నల్లమలసాగర్ ప్రాజెక్టును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ఆర్టికల్ 32 కింద రిట్ పిటిషన్ కంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ వేయడం సముచితమని సుప్రీంకోర్టు సూచించిందని ఉత్తమ్ తెలిపారు. ఆ సూచన మేరకు తక్షణమే సివిల్ సూట్ దాఖలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. రాష్ట్ర తరఫు న్యాయవాది సింఘ్వీ గత వారం సమర్పించిన వాదనలకు అదనంగా సోమవారం మరికొన్ని కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆమోదానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక ఉల్లంఘనలకు పాల్పడిందని సుప్రీంకోర్టు ముందు స్పష్టంగా వివరించామని ఉత్తమ్ పేర్కొన్నారు. పర్యావరణ, అటవీ శాఖ గతంలో జారీ చేసిన స్టాప్‌వర్క్ ఆర్డర్‌ను అమలు చేయకపోవడాన్ని కోర్టు దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. అలాగే గోదావరి నదిలో కేటాయించిన 484.5 టీఎంసీల కంటే ఎక్కువ నీటిని వినియోగించుకునేలా ఏపీ ప్రభుత్వం మౌలిక వసతులు ఏర్పాటు చేసుకుంటోందన్న అంశాన్ని కూడా ప్రస్తావించామన్నారు.

## స్వామి వివేకానంద జీవితం, సందేశాలు నేటి సమాజానికి అత్యంత అవసరం



స్వామి వివేకానంద ట్యాంక్ బౌండ్ చౌరస్తా వద్ద స్వామి వివేకానంద జయంతి 163వ, జాతీయ యువజన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వివేకానంద ఆదర్శాలను అలవర్చుకుని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి యువకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే యువతకు ఆయన ఆలోచనలు నిరంతర ప్రేరణగా ఉంటాయని పేర్కొంటూ, స్వామి వివేకానంద జీవితం, సందేశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. స్వామి వివేకానంద ఉన్నత ఆలోచనలను కేవలం స్మరించడమే కాకుండా, వాటిని మన దైనందిన జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని కావాడిగుడ ఇంగ్లీష్ యూనియన్ చైర్మన్ పులిగారి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

## మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్ నియామకం



హైదరాబాద్ (వాయిస్ టుడే): మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్‌ను నియమిస్తూ, పటేల్స్ సంగం రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్, సీనియర్ నాయకులు కొత్త లక్ష్మణ్ పటేల్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డెగల సతీష్ మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా ఐటీ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ విశేష అనుభవాన్ని సంపాదించానని తెలిపారు. ప్రస్తుతం మున్నూరు కాపు సమాజానికి చెందిన అనేక మంది యువత ఐటీ ప్రొఫెషనల్స్‌గా దేశ విదేశాల్లో స్థిరపడుతున్నారని, వారందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చి సమన్వయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలో ఐటీ రంగంలో పనిచేస్తున్న మున్నూరు కాపు ప్రొఫెషనల్స్‌తో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువతకు ఐటీ ఉద్యోగాలపై అవగాహన కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్ సెషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఐటీ రంగంలో అవకాశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్‌కు కొత్త లక్ష్మణ్ పటేల్‌కు డెగల సతీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంగం నాయకులు, ఐటీ విభాగ ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డెగల సతీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## మేడిపల్లి కోర్టులో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నరేష్ కుమార్ నర్సింగోజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 12 : మేడిపల్లి కోర్టు ప్రాంగణంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నరేష్ కుమార్ నర్సింగోజు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారతదేశపు గొప్ప సంస్కృతి,ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మహనీయుడు అని కొనియాడారు. యువతకు స్వాభిమానాన్ని, జాతీయతను నూరిపోసిన మహోన్నత నాయకుడు స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, రంగారెడ్డి జిల్లా కోర్టు మాజీ అధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాస్,లంబ సత్యనారాయణ,నెల్లికొండ అనిరుద్,వెంకటరాములు, ఆలె నరేంద్ర ,శ్రీకాంతుడు ,చింతల కృష్ణ గారితో పాటు పలువురు ప్రముఖ న్యాయవాదులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్వామి వివేకానంద ఆలోచనలు నేటి సమాజానికి దిశానిర్దేశకాలు అని, ముఖ్యంగా యువత ఆయన సందేశాలను ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వక్తలు పేర్కొన్నారు.



## ఘనంగా పేదల పెన్నిధి స్వర్గీయ పీజేఆర్ 78వ జయంతి

### నివాళులు అర్పించిన నవయువక యూత్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తూము నర్సింగ్ రావు

కూకట్ పల్లి; జనవరి 12(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గంలో సి.ఎల్.పి మాజీ, మాజీ కార్మిక శాఖ మంత్రి పి. జనార్ధన్ రెడ్డి 78వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవయువక యూత్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తూము నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పి. జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబంటి శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, తూము శ్రీనివాస్, సక్కురు బాబురావు, భాశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జక్కిడి కుటుంబం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ఎల్ బి నగర్ జనవరి 12(వాయిస్ టుడే) : సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం నిర్వహించడం జరిగింది. టిపిసిసి ప్రతినిధి శ్రీ జక్కిడి ప్రసన్న ప్రభాకర్ రెడ్డి జక్కిడి సత్య తేజ రెడ్డి పాల్గొని గెలుపొందిన మహిళ మణులకు ప్రథమ బహుమతి 5000/-, ద్వితీయ బహుమతి 3000/-తృతీయ బహుమతి 2000/- మరియు పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మొదలగు బహుమతులు

ప్రధానం చేసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించిన టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రసన్న - ప్రభాకర్ రెడ్డి జక్కిడి సత్య తేజ రెడ్డిలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సిరెడ్డి మదర్ డైరీ చైర్మన్ మందాడి ప్రభాకర్ రెడ్డి,కాలనీ ఉపాధ్యక్షులు నరసింహ రావు శ్రీనివాస్ రెడ్డి రాజయ్య మధుసూదన్ , కృష్ణ రఘు స్వప్న రెడ్డి , కాలనీ అసోసియేషన్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయాలతో యువశక్తి జాగృతి జయంతి ఘన నిర్వహణ

### - ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఇంచార్జీ మాధవరం కాంతారావు



కూకట్ పల్లి; జనవరి 12(వాయిస్ టుడే): జాతి పునర్నిర్మాణ దిశగా స్వామి యువశక్తికి స్ఫూర్తిదాయకుడైన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని 251 వసంతనగర్ డివిజన్ 6వ ఫేజ్‌లో ఉన్న సీనియర్ సిటిజన్ కార్యాలయం వద్ద ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి దేశబత్తుల సుధా రవి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాలు నేటి సమాజానికి ఎంతో ప్రాసంగికమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఇంచార్జీ మాధవరం కాంతారావు హాజరై, స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినవని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు శంకర్ రెడ్డి, సుబ్బరాజు, అలాగే పార్టీ నాయకులు మెడక కోటేశ్వరరావు, వినోద్, పవన్, రమేష్, నరేష్ చారి, వరప్రసాద్, శివయ్య పంతులు, మల్లేష్, కనకయ్య, రవికుమార్, కోటిలింగం, సూర్యకుమారి, సులోచన, లక్ష్మి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బోడుప్పల్ సర్కిల్ వివిధ కాలనీలో ఓపెన్ జిమ్‌ల ప్రారంభం

### ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి ఎంపీ ఈటల రాజేందర్





బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 12 :హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ బోడుప్పల్ సర్కిల్ యందు మారుతీ నగర్, ద్వారాక నగర్, రాజా శేఖర్ కాలనీ, జై శ్రీరామ్ కాలనీ, క్రాంతి కాలనీ యందు ఓపెన్ జిమ్ లను సోమవారం రోజు ఎంపీ ఈటెల రాజేందర్, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఎ. శైలజా తో కలసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ తదితరులు బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోడుప్పల్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి నిర్వహణ

### వేడుకలో పాల్గొన్న బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 12 : సోమవారం గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని, దేశాభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నమస్తే హైదరాబాద్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన మేడిపల్లి సిఐ ఆర్. గోవింద రెడ్డి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 12 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ సీఐ గోవిందరెడ్డి సోమవారం నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పత్రికలు నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలు వెలికి తీస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక సంపాదకులు మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జే హెచ్ (143) అధ్యక్షులు గొడిశాల సోమయ్య గౌడ్, సంఘం సభ్యులు రాజపేట నవీన్ చారి, జిఎం కిషోర్, క్విక్ టుడే సంపాదకులు బుచ్చిరెడ్డి ఉదయ్ , వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

### ఉచితంగా ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్.

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 12 : సోమవారం రోజు ఫిర్జాదిగూడ 17డివిజన్ లో గల శ్రీ వేంకట సాయి నగర్ కాలనీ నందు ఉచిత వైద్య శిబిరం (ఫ్రీ హెల్త్ క్యాంపు) ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరం నందు 30 ఏళ్లు దాటిన వారికి ఉచితంగా బీపీ, షుగర్ టెస్టులు చేయడం మరియు ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్ - ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన) కార్డు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్య సిబ్బంది వారు ప్రజలకు చేస్తున్న సేవకు గాను కుర్ర శివకుమార్ గౌడ్ ను శాల్వతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సంజీవ్ కుమార్, కాలనీ గౌరవ అధ్యక్షులు చిరంజీవి గౌడ్, కాలనీ కమిటీ సభ్యులు మరియు కాలనీ వసులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.





## యువతే దేశ భవిష్యత్తు.. రాజకీయాలకతీతంగా వారిని ప్రోత్సహించాలి : మధుయాష్కి గౌడ్

ఎల్‌బినగర్, జనవరి 11(వాయిస్ టుడే): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మేరా యువభారత్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని స్టేట్ యూత్ సర్వీసెస్ కాన్ఫరెన్స్ హాల్లో నేషనల్ యూత్ డే వేడుకలకు మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేకనంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ. యువతనే దేశ భవిష్యత్తు అని, రాజకీయాలకతీతంగా యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి యువతను ప్రోత్సహించి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుని కల్పించేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి వారిలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. . కేంద్ర ప్రభుత్వం కూడా స్కిల్ యూనివర్సిటీ లాంటి సంస్థలకు నిధులు కేటాయించి యువతను ప్రోత్సహించాలని సూచించారు. స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ తెలంగాణ ఎండీ సోనీ బాలాదేవి,యూత్ ఆఫీసర్ ఐజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ లేకుంటే దేశం చీకట్లో మగ్గేది

**అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల ఆధ్వర్యంలో వైభవంగా 205వ వారం జ్ఞానమాల కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా హాజరైన కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి మధార్**



హైద్రాబాద్ (వాయిస్ టుడే ):కీసర:సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి మధార్ పేర్కొన్నారు. దేశంలోని అణగారిన వర్గాలను జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన ఎన్నో అవమానాలు ఎదుర్కొని కుల రక్కసి చీకట్లను చీల్చి భారతదేశ ప్రజలకు సమానత్వ ప్రజాస్వామ్యంను అందించిన యోధుడు భారత రాజ్యాంగం నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్ వివరించారు. ప్రజలను చైతన్యం చేస్తూ అంబెద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోయే దిశగా కొనసాగిస్తున్న జ్ఞానమాల కార్యక్రమం మండల కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. ఆదివారం 205వారం జ్ఞానమాల సమర్పణకు ముఖ్య అతిధిగా మండల కమిటీ ఆహ్వానం మేరకు కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండీ మధార్ విచ్చేశారు. సుమారు 580మంది విద్యార్థులతో వచ్చిన కళాశాల చైర్మన్ మధార్ అంబేద్కర్ సంఘం చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్పందిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సమాజంలో నిమ్నజాతి వర్గాలకు రాజ్య అధికారాన్ని చేరువచేసే దిశగా వైపు అంబేద్కర్ రచన చేసినట్లు వివరించారు.ఆ మహనీయుడు కృషివల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. నేటితరం యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున్న జ్ఞానమాలకు తరలివచ్చిన కళాశాల విద్యార్థులతో కీసర ప్రధాన చౌరస్తా ఓ పండుగ వాతావరణంను తలపించింది. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధికి మండల కమిటీ అంబేద్కర్ చిత్రపటంకు జ్ఞాపికగా అందజేశారు.ముందస్తుగా బాధ్యతతో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని మండల కమిటీ పోలీసుల సహకారంతో ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శిలు తాళ్ళ కిరణ్, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకటేష్, రాగుల రమేష్ ముదిరాజ్, కీసర శ్రీ సీతారామచంద్ర ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకపు గంగారాం ముదిరాజ్, కీసర మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, మచ్చని రమేష్ యాదవ్, తుడుం శ్రీనివాస్, మాజీ అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట్ల శ్యాం కుమార్, అంబేద్కర్ సంఘం బ్కళాశాల అధ్యాపక బృందం నర్సింహా, భాస్కర్, దమ్మాయిగూడ బీఆర్ ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోడ నరేష్, నాయకులు కనకయ్య, అంబెద్కర్ సంఘం గ్రామ నాయకులు ఎర్రోల సాయిలు పెద్ద ఎత్తున్న విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభలో ఘనంగా రంగోలి పోటీలు



హైదరాబాద్ ; జనవరి 12(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో కాచిగూడలోని మున్నూరు కాపు భవన్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రంగోలి (సంక్రాంతి ముగ్గుల) పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు మున్నూరు కాపు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలలో 25 సంవత్సరాల లోపు మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయగా, 25 సంవత్సరాలు పైబడిన మహిళల కోసం ప్రత్యేకంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అంతేకాకుండా పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేయడం విశేషం. మహిళల్లో మన సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందించాలనే లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా మున్నూరు కాపు మహాసభ ఈ తరహా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ పదాధికారులు గండు సతీష్, కావేటి అజయ్, చెల్మిల్లి మహేష్, కన్వీనర్లు దండు నరేందర్, సకుర్ ఉదయ్ చందర్, కార్యవర్గ సభ్యులు తోట శంకర్, దయానంద్, గర్దాస్ అంజయ్య, పత్తి అనిల్, కటకం మహేష్, బండారి శ్రీధర్, కొమ్మ దామోదర్, అమరం శ్యామ్, ఉగ్గే శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మహిళా అధ్యక్షురాలు చామకూర సుజాత, ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ అన్నపూర్ణ, బండారి జ్యోతి, శాంతి ప్రియ, మంజుల రాణి, ఆకుల మంజుల పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పిల్లి అన్నపూర్ణ, ధూల్‌పేట సంఘం అధ్యక్షుడు కెమిలి ప్రదీప్, ప్రమోద్, మేనేజర్ ప్రశాంత్, రమేష్, క్లర్క్ లావణ్య భూషణ్, సిబ్బంది సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు సోదర సోదరీమణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

నాచారం (వాయిస్ టుడే ):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యానగర్ జిల్లా హబ్సిగూడ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి , (నేషనల్ యూత్ డే) సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యసమితి సభ్యులు కార్తీక్ , సుజయ్,సన్నీ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు



## సీఎల్పీ మాజీ నాయకుడు పి జనార్ధన్ రెడ్డి 78వ జయంతి వేడుకలు

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్ పల్లి; జనవరి 12(వాయిస్ టుడే): మాజీ మంత్రివర్యులు, కార్మిక నాయకుడు, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు దివంగత నేత పి. జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా మూసాపేట్ ఆంజనేయ నగర్ చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్నా పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి. జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి బండి రమేష్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మిక వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పి. జనార్ధన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, పేదల పక్షాన నిలబడి రాజకీయ జీవితాన్ని సాగించిన గొప్ప నేతగా ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పిశెట్టి రాఘవేంద్ర, తూము వేణు, ఎల్లేష్ యాదవ్, తూము సంతోష్, సప్పిడి భాస్కర్ రావు, తూము సచిన్ తదితరులు పాల్గొని పి. జనార్ధన్ రెడ్డికి నివాళులు అర్పించారు.



## స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి: కసిరెడ్డి భాస్కరరెడ్డి

శేరిలింగంపల్లి, జనవరి 12(వాయిస్ టుడే): స్వామి వివేకానంద భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అని బిజెపి నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గౌతమీ నగర్ మున్సిపల్ పార్కు, చందానగర్ లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద ఆశయాలకు అనుగుణంగా ఆయన చెప్పిన మార్గాన యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నూనె సురేందర్, కార్యదర్శి ఆదిశేషయ్య, నూకల తనవ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్




జూబ్లీహిల్స్, 12 జనవరి (వాయిస్ టుడే): రహేమత్ నగర్ డివిజన్ ఎస్ పి ఆర్ హిల్స్ లో ఉన్న వడ్డే ఓబన్న వడ్డెర సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని.విద్య, ఉపాధి, సమానత్వం వంటి అంశాలపై ఆయన చూపిన దృష్టి ఈ తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తోందని..తన వ్యక్తిగత లాభాన్ని కాకుండా, సమాజం మొత్తం ఎదగాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగారాని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కోరారు..ఈ కార్యక్రమం లో వడ్డెర సంఘం ఐక్య వేదిక అధ్యక్షులు వేముల యాదయ్య మరియు కాంగ్రెస్ సీనియర్ లీడర్ భవాని శంకర్ ఇతరులు పాల్గొన్నారు..

# ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవాకార్యక్రమాలు

**--- అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్,**

**-- రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్**



కూకట్ పల్లి; జనవరి 12(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం కైతలాపూర్ సేవాలాల్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనమైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని వసుంధర హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం (హెల్త్ క్యాంప్) నిర్వహించగా, స్వామి వివేకానంద జయంతి మరియు స్వర్గీయ పి.జే.ఆర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ రోషిని జశ్వాల్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాసేవను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తుందని, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. హెల్త్ క్యాంప్‌లో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. అనంతరం



నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ సత్యం శ్రీరంగం, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ చంద్రిక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్ వేణు, కర్క పెంటయ్య, ప్రతాప రెడ్డి, తూము వినయ, శేఖర్ గౌడ్, కృష్ణా రాజ్ పుత్ పాల్గొన్నారు. అలాగే సేవాలాల్ తాండ అధ్యక్షులు శంకర్, కృష్ణ, కిషన్, భరత్, మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసాన్ని మరింత బలపరిచాయని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.



## పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ సామల హేమ బట్టలు పంపిణీ

సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సీతాఫలమండి డివిజన్ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు తన స్వంత ఖర్చుతో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ సామల హేమ మహిళ కార్మికులకు చీరలు,పురుష కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మన హైదరాబాద్ రోడ్లు శుభ్రంగా ఉండటానికి కారణం పారిశుధ్య కార్మికులు అని వీరు చేసే సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు, అలాంటివారికి ఏం చేసిన తక్కువే అని అన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేస్తూ వారి కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ ఏ.ఈ వినయ్, మెడికల్ ఆఫీసర్ శివ ప్రసాద్, ఎస్.ఎఫ్.ఏ లు,జవాన్లు,కార్మికులు పాల్గొన్నారు.





# టీఎస్ఐఐసి కాలనీలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి

### ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జనవరి 12(వాయిస్ టుడే): 129 – సూరారం డివిజన్ టీఎస్ఐఐసి కాలనీలోని చిల్డ్రన్స్ పార్క్ నందు నిర్వహించిన స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బలమే జీవనము, బలహీనతే మరణము అనే స్ఫూర్తిదాయక వ్యాఖ్యాలతో దేశ యువతకు ప్రేరణనందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద అని, స్వామి వివేకానంద వ్యాఖ్యలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వర్ రావు, టీఎస్ఐఐసీ కాలనీ అధ్యక్షులు నేతి రాజు, సీనియర్ సిటిజన్స్ సాయిబాబా, కాలనీ వాసులు చెక్క సురేష్, భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక నాయకుడు మాజీ మంత్రి స్వర్గీయ పి జనార్దన్ రెడ్డి జయంతి సంబరాలు..

జూబ్లీహిల్స్ 12 జనవరి (వాయిస్ టుడే): ఎస్పిఆర్ హిల్స్ లోని పిజెఆర్ టెంపుల్ లో వారి విగ్రహం పై పూలమాలలు వేసి నివాళులర్పించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్.. జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ భవాని శంకర్.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన నిర్మల జగ్గారెడ్డి, కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన ౧+××జ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ ముగ్గుల పోటీలలో 500 మంది మహిళలు పాల్గొన్నారు గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు మరియు పాల్గొన్న మహిళలకు కూడా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివానందం, నందిగామ సర్పంచ్ విక్రమ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిన్న ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పోటీలో పాల్గొన్న వారు తదితరులు పాల్గొన్నారు



## జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ జట్టు ఘన విజయం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్--14 కబడ్డీ పోటీల్లో తెలంగాణ జట్టు అద్భుత ప్రదర్శనతో నాలుగో స్థానం సాధించింది. ఈ సందర్భంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జట్టు సభ్యులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమని పేర్కొన్నారు. మైత్రి మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవలో ముందుంటున్న మాద్రి పృథ్వీరాజ్ ప్రత్యేకంగా పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. యువత క్రీడల్లో ముందుకు సాగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, జట్టు మేనేజర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జనవరి12(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ 296 డివిజన్ శంభీపూర్ లోని స్వామి వివేకానంద స్వామి జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 12న జరుపుకునే స్వామి వివేకానంద జయంతి, ప్రభావవంతమైన మరియు తత్వవేత్త జన్మదినాన్ని పురస్కరించుకుని, యువతకు ఆత్మవిశ్వాసం, సేవ మరియు బలం అనే సందేశంతో స్ఫూర్తినిచ్చేందుకు ఆయన పుట్టినరోజును భారతదేశ జాతీయ యువ దినోత్సవంగా జరుపుకుంటామని వేదాంతాన్ని మరియు యోగాను పరిచయం చేయడంలో ఆయన పాత్రను, ఆయన ప్రసిద్ధ చికాగో పార్లమెంట్ ప్రసంగాన్ని మరియు ఆధ్యాత్మిక ఉద్ధరణ మరియు సామాజిక సంక్షేమంపై దృష్టి సారించి రామకృష్ణ మిషన్ స్థాపనను గుర్తుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమలేష్, శ్యామ్ రావు, ఉట్ల శ్రీహరి, శ్రీశైలం, మల్లేష్, బాలకృష్ణ, సుధాకర్, నర్సింగ్, వినోద్, కళ్యాణ్, అనిల్, సాయి, నవీన్, బబ్లూ, కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడి స్ఫూర్తిగా మన జీవితాల్లో గొప్ప స్థాయికి ఎదగాలి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు కార్తీక్...

సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): మనం వివేకానందుడినీ స్ఫూర్తి గా తీసుకుని మన జీవితాల్లో ఒక గొప్ప స్థాయికి ఎదగాలనీ ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు కార్తీక్ సూచించారు. ఈ మేరకు సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యానగర్ జిల్లా హబ్సిగూడ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి నీ (నేషనల్ యూత్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుజయ్, సన్నీ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత విద్యుత్ బిల్లు పొందుతున్న లబ్ధిదారుల కుటుంబాలకు అజ్ఞాపత్రాలను కోలన్ హన్మంత్ రెడ్డి పంపిణీ

కుత్బుల్లాపూర్ జనవరి 12( వాయిస్ టుడే): అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అక్షరాలా అమలు చేస్తూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని కోట్లాది కుటుంబాలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం లభిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ వీరేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు,రాజి రెడ్డి,రాంచేందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు ప్రేరణ.. స్వామి వివేకానంద

కుత్బుల్లాపూర్ జనవరి 12(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జిహెచ్ఎంసి 295 డివిజన్ భౌరంపేట్ లో జాతీయ యువజన దినోత్సవం....స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి విగ్రహానికి డివిజన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, దేశభక్తిని నింపిన మహానుభావుడని. లేచి నిలబడండి... లక్ష్యాన్ని చేరే వరకు అగకండి అన్న ఆయన సందేశం నేటి యువతకు ఆదర్శం అన్నారు. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం కాదని వ్యక్తిత్వాన్ని నిర్మించేదని ఆయన బోధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పి ఎ సి ఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి నాయకులు మిద్దెల యాదిరెడ్డి భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పీసరి కృష్ణారెడ్డి ది. ప్రభాకర్ రెడ్డి బి కృష్ణారెడ్డి కే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 12(వాయిస్ టుడే): ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మన దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మేధావి అని, యువతకు ఆదర్శవంతుడు స్వామి వివేకానందుడు అని, స్వామి వివేకానంద జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకమని అన్నారు. అలాగే స్వామి వివేకానంద జయంతిని నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం అక్కడ ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, రమేష్, రమేష్ మంజుల్కర్, షాకీర్, బండారి నారాయణ, అరవ వెంకట్, మల్లం శ్రీనివాస్ గౌడ్, తోకల శ్రీనివాస్, రమణారెడ్డి, శంకర్ గౌడ్, నాగన్న, జ్ఞానేశ్వర్ రెడ్డి, పరుసు వేణు, బస్తీ పెద్దలు సంతోష్ యాదిరెడ్డి, వెంకటేష్, గోపాల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వగురు స్వామి వివేకానంద..

**దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడాయన..**

**ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి..**

**నీలం మధు ముదిరాజ్..**

**చిట్కుల్ లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : దేశ జాతిని జాగృతం చేస్తూ, నేటి యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని యువతలో స్ఫూర్తి నింపుతూ మన దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంగా ఇనుమడించేలా చేసిన విశ్వగురువు స్వామి వివేకానంద అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చిట్కుల్ ఎన్.ఎం.ఆర్ క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడైన వివేకానంద దేశంలో హిందూ మతం పునరుజ్జీవనంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. పాశ్చాత్య ప్రపంచానికి భారతీయ వేదాంతం, ఆధ్యాత్మికత, యోగా, తత్వాలను పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషించి మన దేశ గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని కొనియాడారు.

భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న విశ్వాసాన్ని బలంగా నమ్మి ఆత్మవిశ్వాసం, ధైర్యం, కార్యదక్షత కలిగిన పౌరులుగా తయారు చేశారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం ఎంత ముఖ్యమో ఆయన ఆనాడే గుర్తించి యువతకి బోధనలు చేశారని అన్నారు, ఆ మహనీయుడి జన్మదినాన్ని దేశ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఆయన స్ఫూర్తితో యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకుని, క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగితే విజయం తథ్యమని అభివర్ణించారు. ఆ మహనీయుడు అందించిన సందేశం నుంచి యువత స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తు ని బంగారుమయం చేసుకొవడంతో పాటు దేశ అభివృద్ధికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు హర్షనీయం 294 డివిజన్ డిపోచంపల్లి ప్రజలు



కుత్బుల్లాపూర్ జనవరి 12( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 294 డివిజన్ డిపోచంపల్లిలో నూతన విద్యుత్ లైన్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగింది డిపోచంపల్లి గ్రామస్తులు ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి తెలపడం జరిగింది వెంటనే అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించి నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డి ఈ నాగరాజు పాటు సంతోష్ గుప్త ఏ ఆర్ సాదు యాదవ్ శ్రీనివాస్ యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం 13 జనవరి 2026



## రైల్వే అధికారులకు నూతన కార్మిక చట్టాలపై అవగాహన

సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతదేశంలో నూతనంగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలపై అధికారులలో అవగాహన కల్పించడానికి, "భారతదేశం యొక్క నూతన ఏకీకృత కార్మిక చట్టాలు, 'లేబర్ కోడ్ 2025'పై ఒక అవలోకనం" అనే అంశంపై సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), హైదరాబాద్, కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు చెందిన బిశ్వ భూషణ్ ప్రుస్టీ లు దక్షిణ మధ్య రైల్వే అధికారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సెమినార్ కు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, ప్రధాన విభాగాధిపతులు, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు మరియు నాందేడ్ మొత్తం 6 డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పాల్గొన్నారు.

2025 నవంబర్‌లో అమలులోకి వచ్చిన నూతన లేబర్ కోడ్‌ల గురించి కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ నుండి హైదరాబాద్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిశ్వ భూషణ్ ప్రుస్టీ అధికారులకు వివరించారు. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, ఓ.ఎస్.ఎచ్ ఉ వర్కింగ్ కండిషన్ కోడ్ అనే నాలుగు ఏకీకృత కార్మిక కోడ్‌లపై ఆయన వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సెమినార్ అధికారులలో అవగాహన కల్పించడం, వివిధ విభాగాలకు ఆచరణాత్మక అమలు, సమ్మతి, చిక్కులపై దృష్టి సారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రశ్నలను పరిష్కరించడానికి, ఏవైనా సందేహాలను నివృత్తి చేయడానికి ఒక ఇంటరాక్టివ్ సెషన్ ను నిర్వహించారు. ఈ సమావేశం రైల్వే రోజువారీ పని విధానాన్నికి సహాయపడుతుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దక్షిణ మధ్య రైల్వే అధికారులలో కొత్త ఏకీకృత కార్మిక నియమావళిపై అవగాహన కల్పించినందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌ను అభినందించారు.




## మీ భద్రత మీ చేతుల్లోనే...
## ఎసిపి శంకర్ రాజ్...

**నియమాలు అమలు చేసినవారికి పూలు, చాక్లెట్లు, అతిక్రమించిన వారికి జరిమానాలు...**

**ట్రాఫిక్ జంక్షన్ వద్ద రోడ్డు భద్రత అవగాహన...**

సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, మీ భద్రత, మీ చేతుల్లోనే ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు ప్రయాణికులందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా గాంధీ విగ్రహం జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్వేజన ఫౌండేషన్, డాక్టర్ గురవ రెడ్డి, ఎం.డి., కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ నేతృత్వంలో, వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం భాగంగా, మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో వున్నా ట్రాఫిక్ జంక్షన్లలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడానికి, ప్రమాదకర అలవాట్లను తగ్గించడానికి ఇట్టి కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఏసిపి జి. శంకర్ రాజు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శంకరయ్య ఎస్.ఐ లు, ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తో కలిసి యమధర్మరాజు వేషధారణలో కళాకారుడి ద్వారా ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ ఇంటరాక్టివ్ కార్యక్రమం ద్వారా పౌరులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ధారణ, స్టాప్ లైన్ క్రమపాట వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించిన పౌరులకు 5-స్టార్ చాక్లెట్లు, రోజా పువ్వులు కృతజ్ఞతగా అందించారు. అదే సమయంలో నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు కూడా చేపట్టారు. రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా రైడింగ్/డ్రైవింగ్, సీటుబెల్ట్ లేకుండా డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై జరిమానాలు విధించబడ్డాయి. పౌరుల భద్రతను నిర్ధారించడం మా ప్రధాన కర్తవ్యమని ఎసిపి జి శంకర్ రాజ్ తెలిపారు.



## సంజన ప్లే స్కూల్లో సంక్రాంతి సంబరాలు

సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ మొండా మార్కెట్ డివిజన్ పరిధిలోని మారుతి వీధిలో ఉన్న పేరుగాంచిన సంజన సంజన ప్లే స్కూల్ లో సోమవారం ప్రధానోపాధ్యాయురాలు జీ.శారద విజయకుమార్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఆటల, ముగ్గుల, గోరింటాకు, వంటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. తెలుగింటి సాంప్రదాయాలకు, ఆచారాలకు అద్దం పట్టే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు అందరిలో ఆనందాన్ని నూతన ఉత్సవాలు నింపాయని యాజమాన్యం తెలిపింది. రంగురంగుల ముగ్గులు, నోరూరించే పిండి వంటల గుబాలింపులు చిన్నారుల సాంప్రదాయ వస్త్రాలు సంక్రాంతి పండుగ గీతాలకు ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సంజన ప్లేస్కూల్ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ కస్టోడియల్ డెత్ వివరాలకై గాంధీ వైద్య అధికారులను కలిసిన మంద కృష్ణ మాదిగ

సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ పట్టణానికి చెందిన మాదిగ బిడ్డ కర్ల రాజేష్ మృతికి సంబంధించి గాంధీ హాస్పిటల్ లో జరిగిన చికిత్స వివరాల తో పాటు పోస్టుమార్టం వివరాలు అలాగే కేషీట్ మొదలగు అన్ని రికార్డుల గురించి గాంధీ ఆసుపత్రి సూపరిండెంట్, ఆర్ఎంఒ, వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం గాంధీ ఆస్పత్రి ఆవరణలో మీడియాతో మాట్లాడారు. నవంబర్ 16వ తేదీన తెల్లవారుజామున 2.30 గంటలకు గాంధీ ఆస్పత్రి కు జైలు ఎస్కార్ట్ తో వచ్చిన కర్ల రాజేష్‌కు అనుకున్నంత మెరుగైన వైద్యం అందించలేక పోయారని, పోలీసులే కర్ల రాజేష్ హెల్త్ హిస్టరీ కి సంబంధించి తప్పుడు వివరాలు గాంధీ హాస్పిటల్ వైద్యులకు తెలియజేశారని, కర్ల రాజేష్‌కు స్మోకింగ్ డ్రింకింగ్ అలవాటు ఉందని అలాగే డయాబెటిస్ ఉందని లేని రోగాలు ఉన్నట్లు అబద్దాలను కే షీట్‌లో రాయించారన్నారు. వాస్తవానికి కర్ల రాజేష్ ను కోదాడలో జడ్జి ముందు ప్రవేశపెట్టే సమయంలో జడ్జి అతని ఆరోగ్యం గురించి అడిగిన ప్రశ్నలకు తనకు గతంలో ఏ అనారోగ్య సమస్యలు లేవని ఎలాంటి మందులు వాడలేదని చెప్పినట్లు రికార్డు స్పష్టంగా ఉందన్నారు. కానీ ఈ కేసును తప్పుదోవ పట్టించే క్రమంలో లేని రోగాలు ఉన్నట్లు పోలీసులు సృష్టించి డాక్టర్లకు తప్పుడు సమాచారం అందించారన్నారు.అదే తప్పుడు సమాచారాన్ని కేషీట్ లో పొందుపరిచేలా చేశారన్నారు. అలాగే గాంధీ ఆసుపత్రి వైద్యులు రాజేష్ హెల్త్ బులిటెన్ కు సంబంధించి మార్గదర్శక సూత్రాలను సరిగా పాటించలేదనీ, రిమాండ్ ఖైదీగా ఉన్న కర్ల రాజేష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించే క్రమంలో పాటించాల్సినటువంటి చట్టపరమైన మార్గదర్శకాలను ఎక్కడా పాటించినట్లు కనబడం లేదని అన్నారు. పోస్టుమార్టం నిర్వహించడానికి ముగ్గురు వైద్యులను నియమించే విషయంలో అలాగే పోస్టుమార్టం నిర్వహిస్తున్న క్రమంలో చట్టపరమైనటువంటి నిబంధనలు పాటించే విషయంలో నిర్లక్ష్యం వహించారనీ అన్నారు. పోస్టుమార్టంకు సంబంధించినటువంటి ఏ విధమైనటువంటి చట్టపరమైన రికార్డులు గాంధీ హాస్పిటల్ అధికారులు చూపెట్టలేకపోయారనీ చెప్పారు. పూర్తి వివరాలు త్వరలోనే



అందిస్తామని గాంధీ హాస్పిటల్ అధికారులు తెలిపారన్నారు.

పోస్టుమార్టం పంచనామా చేసే విషయంలో ముషీరాబాద్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (తహసిల్దార్) చట్టపరమైన నిబంధనలను పాటించకుండా నిర్లక్ష్యంగా మొక్కుబడిగా వ్యవహరించినట్లు అర్థం అవుతుందన్నారు. అందుకు నిదర్శనమే పోస్టుమార్టం వీడియో రికార్డింగ్ ను తహసిల్దార్ ఏర్పాటు చేయకుండా కేవలం కోదాడ నుండి పోలీసులు తీసుకొచ్చిన వీడియో గ్రాఫర్తో వీడియో తీయించడమే సాక్ష్యంగా కనబడుతుందన్నారు.

పోస్టుమార్టం సమయంలో లేకపోయినప్పటికీ కోదాడ రూరల్ సీ.ఐ తో పాటు ఎస్.ఐ లు గాంధీ హాస్పిటల్ కి వచ్చి తమ పలుకుబడిని ఉపయోగించారనీ అన్నారు. ప్రతి వ్యవస్థను తమ అధికారంతో మేనేజ్ చేస్తూ సీ.ఐ, ఎస్సై లను కాపాడడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. అని ఈ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి అని స్పష్టంగా కనబడుతున్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, అతన్ని కాపాడడం కోసం శత విధాలుగా ప్రయత్నాలు చేసింది అందుకోసం తనకున్న పలుకుబడినంత ఉపయోగించారని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేస్తున్న ప్రతి ప్రయత్నానికి పరోక్షంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకరించారని, వారిద్దరు కలిసే ఎస్సై ని కాపాడడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని అందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి అలాగే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి సూర్యాపేట జిల్లా ఎస్పీ వత్తాసు పలుకుతూ తప్పుల మీద తప్పులు చేస్తున్నారని అన్నారు. తను ధ్రువీకరించిన హైకోర్టుకు సమర్పించిన కౌంటర్ రిపోర్టులో ఈ కేసుకు సంబంధం లేని మరో కేసుకు సంబంధించిన వివరాలను పొందుపరిచి తప్పుడు వివరాలు ఇచ్చాడని,దీనినిబట్టి సూర్యాపేట ఎస్పి సురేష్ రెడ్డిని కాపాడడానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నాడు ఆ క్రమంలో ఎన్ని తప్పిదాల పాల్పడుతున్నాడో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి సూర్యాపేట ఎస్పీ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కర్ల రాజేష్ సంఘటనలో ప్రధాన నిందితుడు ఎస్.ఐ సురేష్ రెడ్డి అయితే పర్యవేక్షణలో విఫలమైన కోదాడ రూరల్ సీ.ఐ ప్రతాప లింగం సస్పెండ్ చేశారని, మరి అదే కారణంతో ఆనాడు ఉన్న డిఎస్పీని ఎందుకు సస్పెండ్ చేయలేదు.ఎస్.ఐ సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి. అని కోదాడ డి.ఎస్.పి తో పాటు సూర్యాపేట ఎస్పీ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. డిమాండ్ చేశారు. సమాజం మొత్తం ఈ సంఘటన మీద రాష్ట్ర ప్రభుత్వం తో పాటు పోలీస్ శాఖ అలాగే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే మొత్తం పద్మావతి రెడ్డి, అనుసరిస్తున్న విధానాల పట్ల క్షుణ్ణంగా గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలి అని అన్నారు.

# ఓయూ ఔటా అధ్యక్షులు మనోహర్‌పై సస్పెన్షన్ వేటు

**అధ్యాపకుల ఆగ్రహం...**



సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) అధ్యక్షుడు ప్రొఫెసర్ మనోహర్ పై ఓయూ అధికారులు సస్పెన్షన్ వేటు విధించారు. దీంతో మరోసారి ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల నిర్ణయం వివాదాస్పదంగా మారింది. ఓయూ ఉన్నతాధికారులు ఏర్పాటు చేసిన కమిటీ ప్రొఫెసర్ మనోహర్ ను వివరణ కూడా కోరలేదని, ఆయనతో కనీసం మాట్లాడలేదని, ఆయనను సస్పెండ్ చేసే ముందు షో కాజ్ నోటీసు సైతం జారీ చేయలేదనీ అధ్యాపకులు చర్చించుకుంటున్నారు. కావాలనే కోర్టు సెలవుల్లో సస్పెన్షన్ విధించారని ఆరోపిస్తూ... అధ్యాపకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యావత్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా అధ్యాపకుల సమస్యలపై పోరాడుతూ, వారికి అండగా నిలబడుతున్నందుకే ఆయనపై కక్ష గట్టారని మండిపడుతున్నారు. అధికారుల నిర్ణయానికి వ్యతిరేకంగా, వీసీ అనాలోచిత నిర్ణయాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. వివిధ రకాల ఆరోపణలు ఉన్న వారికే పదవులు కట్టబెడుతున్నారని, ఏ ఆరోపణ లేని వారైనా తనకు నచ్చకపోతే ఇలా వ్యవహరిస్తున్నారని దుయ్య బడుతున్నారు. ఈ అంశం వివరణకై పలు అధికారులను ఫోన్లో సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

**గవర్నర్కు ఫిర్యాదు చేసిన విధంగానే...**

ఇటీవల గవర్నర్ కు ఔటా ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు... ఓయూ వీసీ అధ్యాపకులను అదే పనిగా వేధిస్తున్నారని, అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఔటా ప్రతినిధులు ఆరోపించారు. వీసీ ఏకపక్షంగా జారీ చేస్తున్న ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించనందుకు తీవ్ర బెదిరింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. దీంతో క్యాంపస్లో భయంతో కూడిన వాతావరణం సృష్టించబడిందన్నారు. ఇంటర్వ్యూ, సెలక్షన్ బోర్డులలో వీసీ అభిప్రాయానికి భిన్నంగా అభిప్రాయం వ్యక్తం చేస్తే నోటీసులు జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు నామమాత్రంగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఆ కమిటీల ద్వారా ముందుగా నిర్ణయించుకున్న దాని ప్రకారం చర్యలు తీసుకుంటున్నారని వాపోయారు. ఆధ్యాపకులను వేధిస్తూ, బాధితులుగా మారుస్తున్నారని విమర్శించారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ సహజ న్యాయం యొక్క సూత్రాలను ఉల్లంఘిస్తూ అసమ్మతిని అణిచివేస్తున్నారని చెప్పారు. పారదర్శకంగా, జవాబుదారీగా ఉండాల్సిన వర్సిటీ పాలనను పూర్తిగా విచ్ఛిన్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారిక, చట్టబద్ధమైన వేదికలలో అసమ్మతిని వ్యక్తపరచడం దుష్ప్రవర్తన కాదని, అది సంస్థాగత పాలనలో ముఖ్యమైన భాగమని అభిప్రాయపడ్డారు. అనుకున్నట్లుగానే ప్రొఫెసర్ మనోహర్ను సస్పెండ్ చేస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులలో రెండు మెమోలు, వాటికి ఆయన ఇచ్చిన జవాబు, దానిపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదికలను కోట్ చేశారు. అధ్యాపకుల పదోన్నతుల ఇంటర్వ్యూ బోర్డులో అప్పటి కెమిస్ట్రీ విభాగం హెడ్గా ఉన్న ఔటా అధ్యక్షుడు ప్రొఫెసర్ సభ్యుడు. బోర్డులో సభ్యులతో ముందస్తు సంతకాలు తీసుకోవడాన్ని ప్రశ్నించినందుకు తనకు మెమో జారీ చేశారని ఆయన తెలిపారు. బోర్డులో వర్సిటీ పరువు తీశానని, ఎగ్జామినర్ ను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించానని అందులో పేర్కొన్నారని చెప్పారు. 47 మంది అధ్యాపకుల ప్రమోషన్లను నిరాకరించడంతో వారికి మద్దతుగా ఔటా ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ ర్యాలీ గురించి ముందుస్తుగా పోలీసులకు, అధికారులు సమాచారం అందించినప్పటికీ, అనుమతి తీసుకోలేదని మరో మెమో జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తాను సమాధానం ఇచ్చినా ముందుగా అనుకున్న దాని ప్రకారం ఒక కమిటీ ఏర్పాటు చేసి తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు.

# బీసీల హక్కులపై రాజకీయం...

**స్థానిక ఎన్నికల వేళ 42% రిజర్వేషన్ల అగ్గిపుల్ల...**

**ఎంపీటీసీ, జడ్పీటీసీ తో పాటు మున్సిపల్ ఎన్నికలపై ముసురుకుంటున్న వివాదం...**

**రిజర్వేషన్ల పై స్పష్టత ఇవ్వాలి...**

**అవసరమైతే ఎన్నికలు బహిష్కరిస్తాం...**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా.అర్. అరుణ్ కుమార్...**

సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలకు మోసం చేస్తే సహించేది లేదని, 42% రిజర్వేషన్లపై మౌనమెందుకనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. అరుణ్ బాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ప్రభుత్వం వేగంగా సన్నద్ధమవుతున్న వేళ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని పక్కన పెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, అవసరమైతే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

రాజ్యాంగబద్ధంగా బీసీలకు కల్పించాల్సిన హక్కులపై పాలక పక్షం, ప్రతిపక్షాలు రెండూ మౌనం పాటించడం అన్యాయమని డా. అరుణ్ బాబు విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంపీటీసీ--జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలకు కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తుండటంతో బీసీ వర్గాల్లో ఆందోళన మరింత పెరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 140కి పైగా పట్టణ స్థానిక సంస్థలు (మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు) ఉండగా, వీటిలో బీసీల జనాభా కీలకంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మేయర్లు, కార్పొరేటర్ల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు కాకపోతే పట్టణ బీసీలకూ తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎన్నికల ముందు స్పష్టత ఇవ్వాలి...**

ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలకు ముందే 42% రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డా అరుణ్ బాబు డిమాండ్ చేశారు. అవసరమైన చట్టపరమైన చర్యలు, ఆర్డినెన్స్ లేదా అసెంబ్లీ తీర్మానం ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామీణ--పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.



**పాలక--ప్రతిపక్షాలపై విమర్శల వర్షం..**

పాలకులు అధికారంలోకి రావడానికి ముందు బీసీలకు ఇచ్చిన హామీలను మరిచారని, ప్రతిపక్షాలు కూడా ఈ అంశంపై గళమెత్తకపోవడం వెనుక రాజకీయ లెక్కలున్నాయని డా. అరుణ్ బాబు ఆరోపించారు. "బీసీల ఓట్లతో గెలిచి, అధికారంలోకి వచ్చాక మమ్మల్ని మరిచిపోతున్నారు" అంటూ బీసీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయనీ తెలిపారు మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల వేళ---గ్రామీణమైనా, పట్టణమైనా---బీసీల 42% రిజర్వేషన్ల అంశం తెలంగాణ రాజకీయాల్లో అగ్గిపుల్లగా మారిందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయమే రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయ దిశను నిర్ణయించనుందన్నారు.

# స్వామి వివేకానంద భారత దేశంలో రామకృష్ణ మఠాన్ని స్థాపించి భారత యువతకు దిశా నిర్దేశం చేసిన మేధావి

## – భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):– జాతీయ యువజన దినోత్సవం 2026 స్వామి వివేకానంద జయంతినీ పురస్కరించుకొని పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం భువనగిరి పట్టణము లోని వివేకానంద విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , జిల్లా గ్రంథలయ చైర్మన్ ఆవేస్ చిస్తి హాజరయ్యారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశంలో రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారు, అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించింది. వివేకానందుడు చిన్నప్పటి నుంచే రోజూ ధ్యానం చేసేవాడని, బాలుడిగా ఉన్నపుడు నరేంద్రుడు చాలా ఉల్లాసంగా, చిలిపిగా ఉండేవాడు. యువకులు అందరూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతురావు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆటలలోనూ, చదువులో ముందుండేవాడని,పాఠాన్ని ఒకసారి చదివితే మొత్తం గుర్తుంచుకునేవాడు అతని జ్ఞాపకశక్తి అమోఘమైనదని యువతకు స్వామి వివేకానంద ఏన్నో ప్రభోదలు చేసి ఆ ప్రబోధాలు యువతను అలవర్చుకోవాలన్నారు.

జిల్లా యువజన మరియు క్రీడాల అదికారి ధనంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప తత్వవేత్తలలో ఒకరైన స్వామి వివేకానంద జీవితం, బోధనలను గౌరవించడానికి భారత దేశం ఈ రోజు జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటుంది. అత్యున్నత లక్ష్యానికి జీవితానాంత ధారపోయామని సందేశాన్నిచ్చిన్న సంస్కరణవాది, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన విశ్వమానవుడు వివేకానందుని మార్గం అందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ,మున్సిపల్ కమిషనర్ రామలింగం , జిల్లా యువజన మరియు క్రీడల అదికారి ధనంజనేయులు, ఎస్.సి కార్పొరేషన్ ఈ.డీ శ్యామ్ సుందర్ , జిల్లా యువజన సంఘం నాయకుడు కరుణ్ , జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువతీ యువకులు క్రీడా సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిధి ):– రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ కమీషనర్ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరతగతిన పరిష్కరించాలి

## – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):– ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరతగతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి 35 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 22, సివిల్ సప్లై 6, గ్రామీణ అభివృద్ధి శాఖ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, సర్వే ల్యాండ్స్ , వ్యవసాయ, మున్సిపాలిటీ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవోశోభారాణి, ఆర్డీవోకృష్ణారెడ్డి,వివిధశాఖలజిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొలనుపాక శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల ప్రత్యేక పూజలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలోని ప్రఖ్యాత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు. ఆలయ సౌందర్యవర్ధనం, భక్తులకు సౌకర్యాలు, మౌలిక వసతుల మెరుగుదల, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని వారు సూచించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించి, కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయాన్ని భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.



# వృద్ధుల కోసం డేకేర్ సెంటర్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం సంతోషకరం

## – భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):– వృద్ధుల కోసం డేకేర్ సెంటర్ ప్రారంభోత్సవంను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బీబీనగర్ లో గల వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ను మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రీడి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు ప్రయాణం పేరిట వయోవృద్ధుల డికేర్ సెంటర్ ప్రారంభించడం వృద్ధులకు అవసరమైన కిచెన్, వైద్యుల కోసం ప్రత్యేక గది, విశాలమైన హాల్, క్యారమ్స్, టెన్నిస్, చెస్ వంటి ఆట పరికరాలు, ఒక చిన్న లైబ్రరీ, ఇతర ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో వున్నాయని, ఈ అవకాశం వృద్ధులు ఉపయోగించుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డే కేర్ సెంటర్ ప్రారంభించడం చాలా సంతోషంగా వుందని ఈ డేకేర్ సెంటర్లో దాదాపు 50 మంది వృద్ధులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉంటాయని,ఇందులో భాగంగా, వారికి అనువైన కిచెన్, వైద్యుల కోసం ప్రత్యేక గది, విశాలమైన హాల్, క్యారమ్స్, టెన్నిస్, చెస్ వంటి ఆట పరికరాలు, ఒక చిన్న లైబ్రరీ, ఇతర ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కేంద్రాలకు వచ్చే వృద్ధులకు పోషకాహారం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాగి జావ, తాజా పండ్లు, పండ్ల రసాలు, ఉప్మా, టీ, బిస్కెట్లు వంటివి అందిస్తారు. ఈ బహుళసేవల డేకేర్ సెంటర్లు వృద్ధుల జీవితాల్లో ఒక కొత్త వెలుగును నింపుతాయన్నారు. జిల్లా సంక్షేమ ఆధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వయోవృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప ముందడుగు వేసిందన్నారు. ఒంటరిగా ఉంటున్న వృద్ధుల కోసం రాష్ట్రవ్యాప్తంగా డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఒంటరి జీవితం గడుపుతున్న వృద్ధుల కోసం తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 37 కేంద్రాలను నెలకొల్పరు. ఈ కేంద్రాల్లో వృద్ధులు పగలంతా గడపడానికి అన్ని రకాల సౌకర్యాలు కలిపిస్తారని తెలియచేసారు. ఈ కార్యక్రమములో గ్రంథలయ చైర్మన్ అవేజ్ చిస్తి , గ్రామ సర్పంచ్ శ్రీనువ్యాస గౌడ్ , బీబీనగర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి బాలాజీ, వైస్ ఛైర్మన్ సద్ది వెంకటరెడ్డి , డివిజన్ ఛైర్మన్ , వయోవృద్ధులా సంక్షేమ భవనం ప్రెసిడెంట్ సత్యనారాయణ , లింగా రెడ్డి ,ఆగమయ్య , మనోహర్ మరియు అల్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి జ. ఆంజయ్య , జిల్లా సంక్షేమ ఆధికారి కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

## :– యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):– ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు.అదే విధంగా పూర్తి చేసిన వెంటనే డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయన్నారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు.మిగిలిన ఇండ్ల ను త్వరగా పూర్తి చేసేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కురుమ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ

సికింద్రాబాద్,జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): కురుమ యువ చైతన్య సమితి రాష్ట అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ గౌరవ అధ్యక్షులు గొరిగే నర్సింహా కురుమ ఆద్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ హాజరయ్యారు. మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల సరిత కురుమ, తుల ఉమ కురుమ, మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య కురుమ, న్యాయ సలహాదారులు నోముల ప్రసన్న కుమార్ కురుమ, బీజేపీ రాష్ట నాయకులు బెజడి బీరప్ప కురుమ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ కురుమ, కురుమ యువ చైతన్య సమితి రాష్ట నాయకులు వివిధ జిల్లా నాయకులతో పాటు సుమారు 200 మంది సర్పంచ్ లు 50 మంది ఉపసర్పంచ్ లు పాల్గొన్నారు. వారందరికీ శాలువాతో సన్మానించి మెమెంటో అందించారు.ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ... కురుమలు రాజకీయంగా చాలా ముందుకు వస్తున్నారు చదువులో కూడా ముందుండాలి అని కురుమ సమాజానికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కురుమ యువ చైతన్య సమితి నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు.



# పేద ప్రజలకు హక్ దర్శక్ ఈ శ్రమ్ కార్డులు కొండంత ఆసరా...

## బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు నిమ్మ నాగలక్ష్మి

సికింద్రాబాద్, జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల భద్రత కోసం హక్ దర్శక్ ఈ శ్రమ్ కార్డులను జారీ చేస్తుందని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల ఏళ్ల వయసు ఉన్న వారు ఈ కార్డులను సంఘటిత రంగ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు నిమ్మ నాగలక్ష్మి సూచించారు. సోమవారం బన్సీలాల్ పేట్ లో నిమ్మ నాగలక్ష్మి ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈ శ్రమ్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని భోలక్పూర్ ప్రాంతంలోని ముత్యాలమ్మ దేవాలయం ఆవరణ లో చేపట్టారు. దీనికి హాజరు అయిన నిమ్మ నాగలక్ష్మి అర్హులు అయిన అందరికీ ఈ శ్రమ్ కార్డుల నమోదుపై అవగాహన కల్పిస్తూ మాట్లాడడం జరిగింది. ఈ శ్రమ్ కార్డులు ఉన్న వాళ్లకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని సూచించారు. ఈ కార్డు ఉంటే ప్రధానంగా రెండు లక్షలు ప్రమాద బీమా 60 ఏళ్లు దాటిన తర్వాత పెన్షన్ వంటి ఎన్నో పథకాలకు లబ్ధి చేకూరుతుంది అని అన్నారు. వీటితోపాటు చదువుకున్న వారికి ఎన్సిఎస్ కార్డులు, బిజినెస్ చేసుకుంటున్న వారికి ఉద్యశీ రిజిస్ట్రేషన్లను చేయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హక్ దర్శక్ హైదరాబాద్, రంగారెడ్డి కోఆర్డినేటర్ బి.రాజు యాదవ్ స్థానిక బస్తీవాసులు సత్తమ్మ, మంగమ్మ, సత్యనారాయణ, ఝాన్సీ రాణి,కమలమ్మ ,అఫ్సర్ ,బస్తీపెద్దలు జి .గోపాల్, జి.రామారావు నిమ్మ సంతోష్ సుమారు 200 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని నమోదు చేయించుకున్నారని తెలిపారు.



# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):– కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ప్రియతమ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ పీ ప్రమోద్ కుమార్. గ్రంథాలయ చైర్మన్ అవేచి చిస్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, బెండ శ్రీకాంత్, వస్తువుల సాయి సంతోష్, కూర శీను, నర్సింగరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిట్టల బాలరాజు మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ప్రియాంక గాంధీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎంతో కృషి చేయాలని అటు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసుకుంటూ రాబోయే 2029 లో దేశంలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ కావాలని ప్రతి ఒక్క కార్యకర్త కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి ప్రజా పాలన ప్రజల కొరకు నిత్యం ప్రజల మధ్యలే ఉన్న నాయకుడు మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రివర్యులు యనముల రేవంత్ రెడ్డి వారి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో చైర్మన్లు కౌన్సిలర్లు గెలుపు కొరకు మన చేసిన అభివృద్ధి పథకాలు సన్నబియం రేషన్ కార్డులు ఇందిరమ్మ హౌస్ లోన్ 5 లక్షలు, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200యూనిట్లు కరెంటు బిల్లు మాఫీ, మరెన్నో సంక్షేమ పథకాలు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లి గెలుపు బాటలో మన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య నాయకత్వంలో మున్సిపల్ మున్సిపల్ కౌన్సిలర్ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నాయకత్వంలో పనిచేస్తామని అన్నారు.



## లింగాల ఘనపూర్ కురుమ సంఘం క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కడియం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో కురుమ సంఘం నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, సంప్రదాయ నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ,కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కురుమ సంఘం ఐక్యత, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, కురుమ సంఘానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కురుమ సంఘం ఐక్యత సమాజానికి ఆదర్శం. సంప్రదాయాలు, సంస్కృతి కాపాడుకుంటూ ముందుకు సాగాలి విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధిపై యువత దృష్టి పెట్టాలి తెలంగాణ ప్రభుత్వం అన్ని కుల సంఘాల సంక్షేమానికి ప్రాధాన్యం,.కురుమ సంఘం అభివృద్ధికి తన పూర్తి సహకారం భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా సంఘ కార్యకలాపాలు కొనసాగాలన్నారు..ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొలనుపాక పాక బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలో నిర్మాణం అవుతున్న బ్రిడ్జిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం రోజు పరిశీలించారు.బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు, పనులు నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. కొలనుపాక బ్రిడ్జి పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు,కొలనుపాక సోమేశ్వర ఆలయం,సోమేశ్వర ఆలయానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడి,రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు సులభతరం అవుతుందని వారు తెలిపారు. ప్రాంత అభివృద్ధికి ఈ బ్రిడ్జి కీలకమని పేర్కొన్న వారు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు

**- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**

జమ్మికుంట జనవరి 12 (వాయిస్ టుడే): సోమవారం రోజు జమ్మికుంట పాత (గ్రేన్) మార్కెట్ యార్డులో ఈవెంట్స్ ఢ సౌండ్స్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. మొదటి బహుమతి గా గెలుపొందిన వారికీ 5,000 రూపాయలు, రెండవ బహుమతి గా గెలుపొందిన వారికీ 3,000 రూపాయలు, మూడవ బహుమతి గా గెలుపొందిన వారికీ 1,500 రూపాయలు ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారిని హేమలత, మార్కెట్ వైస్ - ఛైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట మండలం పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక - శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో వైభవంగా ‘శ్రీ లక్ష్మీ నరసింహ సంక్రాంతి రైతు సంబరాలు’

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ



కృష్ణా జిల్లా-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో “శ్రీ లక్ష్మీ నరసింహ సంక్రాంతి రైతు సంబరాలు -- 2026” అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే యార్లగడ్డ భోగి మంటలను వేసి సంబరాలను ప్రారంభించారు. తెలుగువారి సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో రైతులను ప్రోత్సహించేందుకు ఒంగోలు, పుంగనూరు, కపిల జాతులకు చెందిన జాతీయ స్థాయి ఆవుల అందాల పోటీలు నిర్వహించి, విజేతలకు భారీ నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో ఒంగోలు జాతి ఆవుల విభాగంలో పళ్ళు కలిపిన ఆవులు విభాగం, 6 పళ్ళ విభాగం, నాలుగు పళ్ళ విభాగం , రెండు పళ్ళ విభాగం, పళ్ళు కలిపిన పుంగనూరు ఆవులు, 2,4,6 పళ్ళ పుంగనూరు ఆవులు, మరియు కపిల జాతి ఆవుల విభాగాల్లో విజేతలకు క్యాష్ బహుమతులు అందచేశారు. సుమారు 6.5 లక్షల మొత్తం బహుమతులు అందచేశారు. ఆవుల అందాల పోటీలతో పాటు గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, కోలాటం మరియు మహిళలకు సంప్రదాయ ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ తెలుగు పండుగలలో సంక్రాంతి అత్యంత పెద్ద పండుగ అని మన పాడిపంటలు, పశుసంపదే మనకు అసలైన ఆస్తి అని అన్నారు. నిరంతరం కష్టపడి పశుపోషణ చేస్తున్న రైతులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అంతరించిపోతున్న మన జాతి సంపద అయిన పుంగనూరు, ఒంగోలు జాతి ఆవుల పోషణను మనం కాపాడుకోవాలి, వాటిని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది అని పిలుపునిచ్చారు. రైతులను ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ జాతీయ స్థాయి ఆవుల అందాల పోటీలు నిర్వహించామని, విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామీణ సంస్కృతిని కాపాడటంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రతి ఇంటి ముంగిట ముగ్గులు వేసి, గంగిరెద్దులు, హరిదాసులను ఆహ్వానిస్తూ సంప్రదాయాలను గౌరవిస్తున్న మన మహిళల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కక్షపూరితంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులన్నింటినీ మాఫీ చేయిస్తానని ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు అండగా ఉండటంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాసన్నేనీ రాజా, ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బీజేపీ రాష్ట్ర రైతు మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని, టీడీపీ నాయకులు గూడపాటి తులసి మోహన్ , గొడ్డళ్ళ చిన రామారావు, కొలుసు రవీంద్రబాబు, మొవ్వ వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబూరావు, బోడపాటి రవి, బొప్పన హరికృష్ణ, మూల్పూరి సాయి కల్యాణి, బుస్సీ నాగప్రసాద్, పరుచూరి నరేష్, పొదిలి లలిత, మేడేపల్లి రమ, నెక్కంటి శ్రీదేవి, కానూరీ శేషు మాధవి, సూర్య కుమారి, మేకల స్వాతి, పాలడుగు మల్లిఖార్జున రావు, కొండేటి వెంకటేశ్వరరావు, కొసరాజు సాయి, కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, బుస్సే సరిత, యనమదల సతీష్, కాసర్నేని రంగబాబు, గరిమెళ్ళ నరేంద్ర, బెజవాడ నాగేశ్వరరావు, తంగిరాల శ్రీనివాసరావు, కొల్లా ఆనంద్, అద్దేపల్లి సాంబు, నబిగాని కొండయ్య, కొమ్మారెడ్డి రాజేష్, పడమట రంగారావు, సూరిబోయిన రాంబాబు, బేతాళ ప్రమీల రాణి, అన్నే హరికృష్ణ, అరికట్ల రవి, కలపాల కుమార్, అడుసుమిల్లి నవీన్ మరియు ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురంలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**గ్రామాల్లో భోగి పండుగ విశిష్టతను చాటిన రంగవల్లులు**

**విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ**



ముదిగొండ మండలం జనవరి 12 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో భోగి పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంబాని నగర్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, జానీ మియా, సర్పంచ్ సలీమా ఖాసీం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిరణ్ మాధవి, ఉప సర్పంచ్ పెద్దపొంగు రమాదేవి, వార్డు మెంబర్లు,గ్రామ పాలన రెవిన్యూ అధికారి నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్‌లో వైభవంగా ‘సంక్రాంతి సంబరాలు’

కృష్ణా జిల్లా-గన్నవరం : విజయవాడ ఎనికేపాడులోని సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి పండుగ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సంబరాలలో విద్యార్థులు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ పాల్, అనిలా మరియు వైస్ ప్రిన్సిపాల్ అనిల్ మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులకు మన భారతీయ సంస్కృతి, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సాంస్కృతిక ప్రదర్శనలు: విద్యార్థులు హరిదాసు కీర్తనలు, సంక్రాంతి పాటలకు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బహుమతుల ప్రదానం: వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. భోగి మంటలు ఢ రంగవల్లులు: పాఠశాల ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా పండుగ వాతావరణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 12 : స్థానిక కొత్తగూడెం లోని సోమవారం శారదకుటీర్ ప్రాంగణం లో గల సేవ భారతి వివేకానంద యువ కేంద్రం నందు అధ్యక్షులు సరంజన అగర్వాల్ సెక్రటరీ పాండురంగ విఠల్ ఆధ్వర్యం లో ఈ వేడుకలు జరిగాయి.

ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథి మెండు రాజమల్లు (స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొత్తగూడెం) వివేకానంద జీవిత చరిత్ర గురించి తెలుపుతు నేటి సమాజం సన్మార్గం లో నడవాలి అన్న,విలువలతో జీవించాలి అన్న, వివేకానంద బోధించిన ధర్మ మార్గమే అత్యున్నతమైనది గా తెలియ చేశారు.ప్రపంచం లోనే ఉపయోగ కరమైన జనాభా యువత అత్యధికంగా కలిగిన దేశం భారత దేశం అని దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అంటే యువతే ప్రధానం అని కొనియాడరు. అనంతరం ముఖ్య వక్త చేపూరి రామచంద్ర రావు (ఖమ్మం విభాగ్ కార్యవహ) ప్రపంచానిక జ్ఞాన జ్యోతుల తో నింపిన స్వామి వివేకానంద మన దేశం లో జన్మించటం ప్రతి యొక్క భారతీయుడికి గర్వకారణం అని కొనియాడారు.అలాంటి ధర్మాత్ములు నడిచిన నేటి బాలలకు తెలియచేయాలి, దత్తుడి జీవిత చరిత్ర ప్రతి యొక్క విద్యార్థి చదవి సమాజం లో నైతిక విలువలు,సామాజిక విలువలు కలిగి ఉన్నత పౌరులుగా ఎదగాలి అని సూచించారు. కార్యక్రమం అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి జ్ఞాన ప్రసాదంగా స్వామి వివేకానంద భారత జాతికి ఆశ జ్యోతి అని పుస్తకం తో పాటు మిఠాయి ను అందించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పిల్లి రాజేశ్వరరావు, జి.సత్యనారాయణ,మూర్తి, న్యాయవాదులు రాంప్రసాద్ రావు, వేణు వాసురావు, కృష్ణప్రసాద్, లావణ్య,రమేష్ నాయక్, అత్తులూరి మనిష్, నాగేశ్వర రావు బీజేపీ, విహెచ్పి శ్రీధర్, సురేష్(వారాహి), కమిటీ సభ్యులు చందర్ రావు, వెంకటేష్, మదన్ రెడ్డి,పుర ప్రముకులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జేపీఎల్ 2 క్రికెట్ టోర్లమెంట్ ఫైనల్ రన్నర్ విన్నర్ బహుమతులు అందజేస్తున్న యువ నేత ఉదయ్ శంకర్ పాటీల్

ఝరాసంగం, జనవరి 12: ఝరాసంగం గ్రామ మైదానంలో ఫ్రేడ్స్ లెవెల్ క్రికెట్ పోటీలు రెండు రోజులు పాటు కొనసాగాయి చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఝరాసంగం మండల యువ నేత ఉదయ్ శంకర్ పాటిల్ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామ యువకులు ఈ క్రికెట్ టోర్నీను నిర్వహించడం పట్ల హర్షవ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ కాంగ్రెస్ నాయకులు రాయికోటి నర్సిములు డాక్టర్ జాన్ శ్రీకాంత్, రాజాక్, అనిల్ శివ మౌలానా ఇస్మాయిల్ ఇమ్రాన్ ఖాజా, క్రికెట్ టోర్నీ నిర్వహకులు,గ్రామ ప్రజలు,క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## బహుమతి ప్రధానం చేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకొంట చందర్



పెద్దపల్లి జిల్లా: జనవరి .12 (వాయిస్ టుడే) గోదావరిఖని: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడింది తొలి సీఎం కేసీఆర్ తెలంగాణ ఆడబిడ్డలను కంటికి రెప్పలా చూసింది బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్రాంతి నాడు కేసిఆర్ పాలన కోరుకంటూ... జై తెలంగాణ ...జై కేసీఆర్ అంటూ ముగ్గులు వేయాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ మహానేత తొలి సీఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేశారని వారి హయాంలోనే మహిళల సంక్షేమం జరిగిందని, ఆడబిడ్డలను కంటికి రెప్పలా కాపాడిన ఘనత కెసిఆర్ దక్కుతుందని,రాబోవు కాలంలో కేసీఆర్ పాలన రావాలని సంక్రాంతి పండుగ నాడు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ మహిళమణులంతా ముగ్గులు పెట్టాలని రామగుండం మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని పట్టణం జిఎం కాలనీ మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేళ్ల కెసిఆర్ పాలనలో మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు, పెద ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహార్లు అందించింది కేసీఆర్ అన్నారు. మహిళ సంక్షేమానికి కేసీఆర్ హాయంలోనే జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ఉద్యమానికి ఈ మహిళ లోకమంతా అండగా నిలిచారని ముగ్గులతో జై తెలంగాణ నినాదాలతో తెలంగాణ వాదాన్ని ఎత్తుకున్నారని గుర్తుచేశారు.2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలకు జరిగింది ఏమీ లేదని రెండు సంవత్సరాలుగా బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరలు అందించలేకపోయరన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పాలన పట్ల విసిగిపోయారని కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారని అన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి మహిళలు ముందు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ ముగ్గులు వేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటిల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందించారు. మెదటి బహుమతి పద్మకు 10 వేలు, రెండవ బహుమతి దుర్గం రేణుక కు 5 వేలు మూడవ బహుమతి దివ్యకు 3 వేలు ముగ్గుల పోటీల్లో పాల్గోన్న 100 మంది మహిళలు చీరాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందించారు. ఈ కార్యక్రమం లో కౌశిక హరి మూల విజయ రెడ్డి పాముకుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణి జనగామ కవిత సరోజిని నారాయణదాసు మారుతి వడ్డెపల్లి శంకర్ అచ్చే వేణు జక్కుల తిరుపతి నీరటి శ్రీనివాస్ పిల్లి రమేష్ చల్లా రవీందర్ రెడ్డి నూతి తిరుపతి రంగ జ్యోతి భాను ప్రసాద్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ కిరన్ జీ నిమ్మరాజుల సాగర్ గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చిగురుమామిడి, జనవరి 12 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, చిగురుమామిడి గ్రామాల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిగురుమామిడి వైద్యాధికారులు మాట్లాడుతూ, శిబిరంలో ప్రజలకు ఉచితంగా రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించామని తెలిపారు. ముఖ్యంగా టీబీ వ్యాధిగ్రస్తులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీకి సంబంధించిన మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. గ్రామాల్లో మందులు అందుబాటులో లేని పరిస్థితుల్లో చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా మొత్తం 159 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు వెల్లడించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మౌనిక, చిగురుమామిడి సర్పంచ్ అకవరం భవాని శివప్రసాద్, ఉపసర్పంచ్ విజయలక్ష్మి రాజు, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, స్వరూప రాణి, దేవేందర్ రెడ్డి, వైద్య అధికారులు లక్ష్మీ ప్రసన్న, గిరిజ శ్రీ, హెల్త్ సూపర్వైజర్ హేమలత, టీబీ కోఆర్డినేటర్ పారిజాతం, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, స్వరూప, పద్మ, హెల్త్ అసిస్టెంట్ రమేష్, లింక్ వర్కర్ మమత, సూపర్వైజర్ లక్ష్మణ్, వార్డ్ మెంబర్లు, ఆశా వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## రామగుండం నగర పాలక సంస్థ తుది ఓటరు జాబితా విడుదల

పెద్దపల్లి జిల్లా: జనవరి. 12 (వాయిస్ టుడే) గోదావరిఖని: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారశీ రామగుండం నగర పాలక సంస్థ తుది ఓటరు జాబితా సోమవారం ప్రచురించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహిశీచిన. మొత్తం 60 డివిజన్లలో 1, 83, 049 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 91, 441 , మహిళలు 91, 578 , ఇతరులు 30 ఉన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , టి పి బి ఓ లు హిమజ , సింధూజ పాల్గొని జాబితా ప్రదర్శించారు.

## జాగ్రత్త మీ ఇంటికి ఉత్తమ రక్షణ సీఐ. ఇంద్రసేనారెడ్డి



పెద్దపల్లి జిల్లా: జనవరి. 12 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం కమిషనరేట్ పరిధిలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. సంక్రాతి పండుగకి ఉరికెళు _న్నారా... జాగ్రత్త.. పోలీస్ వారి సూచనలు పాటించండి. అప్రమత్తంగా ఉండండి.మీ జాగ్రత్తే.మీ ఇంటికి ఉత్తమ రక్షణ. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయాల్ 100 కి సమాచారం అందించాలి గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి సంక్రాతి పండుగ సందర్భంగా సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు, ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాంఈ సమయం లో గోదావరిఖని వన్ టౌన్ పరిధి ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

**ప్రజలకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల సూచనలు:**

మీ విలువైన వస్తువులను భద్రపరచండి, పండుగలను సురక్షితంగా జరుపుకోండి. మీ ఇళ్లు సురక్షితంగా ఉన్నప్పుడే పండుగ ప్రయాణాలు సురక్షితం. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఇతరులకు అందుబాటులో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.

మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్, చెట్లకు లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను, వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. 1000 వేయి రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయి అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుంది. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన వేయాలి. ఇంటిముందు, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీమీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100.కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీఐ తెలిపారు.

# సంక్రాంతి సంబరాల్లో క్రీడా ఉత్సవం

## ఉల్లంపల్లిలో వాలీబాల్ మెగా టోర్నమెంట్ ప్రారంభం



చిగురుమామిడి, జనవరి 12 (వాయిస్ టుడే): సంక్రాంతి పండుగ శుభసందర్భంగా మండలంలోని ఉల్లంపల్లి గ్రామం క్రీడా ఉత్సాహంతో మార్మోగింది. గ్రామ ప్రజలు, యువత, విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే సదుద్దేశంతో ఉల్లంపల్లి గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో వాలీబాల్ మెగా టోర్నమెంట్‌ను ప్రాథమిక పాఠశాల ఉల్లంపల్లి క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌ను జూనియర్, సీనియర్ అనే రెండు విభాగాల్లో నిర్వహించగా, గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ వార్డ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చిగురుమామిడి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మార్క రాజకుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారులను ఉత్తేజపరిచేలా ప్రసంగించారు. జూనియర్ విభాగంలో గెలుపొందిన విన్నర్, రన్నర్ జట్లకు ప్రోత్సాహకంగా రూ.3,500 నగదు బహుమతిని అందిస్తామని ప్రకటించారు.

అదేవిధంగా ఉల్లంపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకులు సుధగోని శ్రీనివాస్ పాల్గొని, సీనియర్ విభాగంలో విజేతలుగా నిలిచే జట్లకు రూ.5,000 నగదు బహుమతి అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉప సర్పంచ్ కానవేని జితేందర్ రన్నర్ జట్టుకు రూ.2,000 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. గ్రామ 9వ వార్డు సభ్యులు కొత్త మధు, 10వ వార్డు సభ్యులు కానవేణి రజినీకాంత్ గెలిచిన క్రీడాకారులకు వాలీబాల్ టోర్నమెంట్‌కు అవసరమైన క్రీడా సామాగ్రిని అందించడంతో పాటు, జ్ఞాపికలను కూడా ప్రదానం చేస్తామని ప్రకటించారు.

ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు కొనసాగుతుందని, జూనియర్ మరియు సీనియర్ విభాగాల్లో ఉల్లంపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు అందరూ పాల్గొని ఈ క్రీడా వేడుకను విజయవంతం చేయాలని గ్రామ పంచాయితీ పాలకవర్గం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జ్యోతి, వార్డ్ సభ్యులు కోల రజిత, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కానవేని శివకుమార్, కోల సంపత్, చెప్యాల రామకృష్ణ, కొలిపాక అజయ్, బుర్ర సంపత్ కుమార్, బుర్ర రమేష్, పత్తేం రాజు, కానవేని పవన్ కళ్యాణ్, పంప్ డ్రైవర్ బండారి వెంకటేశ్వర్లు, గడ్డం రమేష్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు, యువకులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు. సంక్రాంతి సంబరాలకు క్రీడా కళను జోడిస్తూ నిర్వహించిన ఈ వాలీబాల్ టోర్నమెంట్ ఉల్లంపల్లి గ్రామానికి మరో మైలురాయిగా నిలిచిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### 23 ఫిర్యాదులు స్వీకరణ: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల జనవరి 12 (వాయిస్ టుడే) ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## బోయినపల్లి ఉప సర్పంచ్‌కి జిల్లా గౌడ సంఘం ఘన సన్మానం

బోయినపల్లి జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల బోయినపల్లి ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఉపసర్పంచ్ మెరుపుల చందన జలంధర్ లను సిరిసిల్ల లో జిల్లా గౌడ అఫీషియల్,ప్రొఫెషనల్ ఆధ్వర్యం లో రాజన్న సిరిసిల్ల లో ఇటీవల నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్ ,ఉపసర్పంచ్ లను సన్మానించగా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ మెరుపుల చందన జలంధర్ లను శాలువాతో సన్మానించి మెమెంటో ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సైతం గౌడ కులస్తులు అత్యధిక స్థానాలు గెలిచి గౌడ కులస్థుల సత్తా చాటాలని కోరారు.

## మేకల ప్రవీణ్ మృతదేహాన్ని తీసుకు వచ్చేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చర్యలు



బోయినపల్లి జనవరి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన మేకల ప్రవీణ్ అనే యువకుడు ఆరు నెలల క్రితం యూరప్ దేశమైన ఆర్మేనియా కి ఉపాధి కోసం వలసజీవిగా వెళ్లి, రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణం చెందాడని అతని మృతదేహాన్ని తిరిగి తన సొంత గ్రామానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సంప్రదించగానే, వెనువెంటనే విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదించి, వీలైనంత త్వరగా ప్రవీణ్ మృతదేహం స్వగ్రామానికి తరలించే ఏర్పాటు పూర్తి చేయాలని విదేశాంగ శాఖను కోరినట్లు మండల బిజెపి అధ్యక్షుడు పరుశరాములు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ శోకతప్తంలో నిండిన ప్రవీణ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు.

## మినీ మేడారం సమ్మక్క సారక్క జాతరకు ముఖ్య మంత్రికి పాడి ఉదయానంద రెడ్డి ఆహ్వానం



వీణవంక జనవరి 12 (వాయిస్ టుడే): సమ్మక్క- సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సందర్భం లో వీణవంక గ్రామం లో పాడి రామకృష్ణా రెడ్డి మరియు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరను గ్రామంలో ఘనంగా జరుపుకుంటారు. ఈ 2026 వ సంవత్సరంలో జరగబోయే వీణవంక మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర 50వ సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్న ఆధ్యాత్మిక వేడుక కావున వీణవంక మినీ మేడారం శ్రీ సమ్మక్క -- సారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి 50 సంవత్సరాల ఆహ్వాన పత్రికను అందజేసిన ఆహ్వానించారు పాడి ఉదయ్ నందన్ రెడ్డి